بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 7

సంచిక : 49-50

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**08-15 డిసంబర్ 2022 క్రీ, శ. 13-20 జమాదిఉల్ అవ్వల్ 1444 హి,ఖ.**

**08-15ఫతహ్ 1401 హి, శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلۡ یٰۤاَیُّہَا النَّاسُ

اِنِّیۡ رَسُوۡلُ اللّٰہِ اِلَیۡکُمۡ جَمِیۡعَا

الَّذِیۡ لَہٗ مُلۡکُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ

لَاۤ اِلٰہَ اِلَّا ہُوَ یُحۡیٖ وَیُمِیۡتُ (الاعراف:159)

**అనువాదం:** నీవు ఇట్లనుము " ఓ మానవులరా! నిశ్చయముగా నేను మీరందరి వైపు అల్లాహ్ ప్రవక్తగా వచ్చిన వాడను. భూమ్యాకాశముల ప్రభుత్వము అతనిదే. అతనికి తప్ప మరో ఆరాధ్యుడు లేడు. అతడు బ్రతికించును. చంపును కూడ.

**(ఆరాఫ్: 159).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

యూరప్ ప్రజల వలె ముసుగును వీడవలెనని ప్రజలు పట్టుబట్టుచున్నారు. కాని ఇది ఏ మాత్రము సమంజసము కాదు. స్త్రీల ఈ స్వాతంత్ర్యమే పాపములకు, నేరములకు మూలమగును. ఇటువంటి స్వాతంత్ర్యమును కొనసాగించుచున్న దేశముల ప్రవర్తనల స్థితిని అంచనా వేయుము.

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

ధర్మము, మతము తమ స్వాతంత్ర్యమును హరిస్తున్నదని, కొన్ని ఆంక్షలు విధిస్తున్నదని కొందరు భావింతురు. కాని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను: وَمَا جَعَلَ عَلَیۡکُمۡ فِی الدِّیۡنِ مِنۡ حَرَجٍ (అల్‌హజ్:79) అనగా ధర్మము వలన మిమ్ము కష్టాలకు గురిచేయుట మా లక్ష్యము కాదు. వాస్తవానికి ధర్మ శాసనము మానవ భారములను తగ్గించడమే కాక అన్ని రకాల బాధలు, ప్రమాదముల నుండి మానవులను రక్షించును. మీ కొరకు అవతరించబడిన ఈ ధర్మము అనగా ఇస్లాం ధర్మములో మిమ్ములను ఇబ్బందికి గురి చేయు ఏ ఆదేశము లేదని, అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో స్పష్టము చేసినాడు. అంతేగాకా ప్రతి చిన్న ఆదేశము నుండి పెద్ద ఆదేశము వరకు అన్నియ కరుణ, శుభములతోనే నిండియున్నవి. మానవ ఆలోచన తప్పు కావచ్చును కాని అల్లాహ్ తఆలా శాసనములో ఎలాంటి తప్పిదముండదు. అల్లాహ్ తఆలా సృష్టి అయిన మనము అతని ఆదేశానుసారం నడుచుకొననిచో మనమే నష్టపోవుదుము. ఒకవేళ మానవుడు తెలివిని ఉపయోగించనిచో నేను మానవులను మార్గభ్రష్టులుగా చేస్తానని ఆది నుండి ప్రతిజ్ఞ చేసిన షైతాన్ మనలను వినాశక లోయలో పడవేయును. ఈ దాడి నుండి రక్షణ పొందగోరినచో అతని ఆదేశములను అనుసరించుట అనివార్యము. కొన్ని విషయములు బాహ్యములో చిన్నవిగా కనిపించును. కాని కాలానుగుణంగా వాటిని సామాన్యమైనవిగా భావించినచో వాటి ఫలితములు భయంకర స్థితిని దాల్చును. కనుక ఒక విశ్వాసి ఎన్నడు ఏ విషయమును చిన్నదిగా భావించకూడదు.

నేడు ప్రపంచములోని అధికులు ధర్మమును వీడినట్లు మనము చూస్తున్నాము. అందుకే వారి మంచి, చెడుల ప్రామాణికములు కూడ మారుచున్నవి. ఉదా॥ స్వాతంత్ర్యము పేరున స్త్రీ, పురుషులలో నగ్నత్వము అధికమగుచున్నది. విచ్చలవిడిగా నిర్లజ్జ పనులు చేయుటయే ప్రగతికి చిహ్నముగా భావిస్తున్నారు. నామ మాత్రానికి కూడ వారిలో లజ్జ కనిపించడం లేదు. కనుక ఇక్కడ యుంటున్న మన అబ్బాయిలు, అమ్మాయిలపై కూడ దీని ప్రభావము పడుట సహజమే. కొంత మేరకు పడుచునన్నది కూడ.

కొందరు అమ్మాయిలు యవ్వన దశకు చేరుకోగానే ఇస్లాంలో ముసుగెందుకు అనివార్యము?, టైట్ జీన్స్, బ్లౌజ్ ధరించి ముసుగు లేకుండా మేమెందుకు బయటికి వెళ్లకూడదు ?, ఇక్కడి యూరప్ స్వతంత్ర అమ్మాయిల వలె మేమెందుకు వస్త్రాలు ధరించకూడదు ? అని నన్ను ప్రశ్నిస్తుంటారు. ఇందుకై ముందుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ధర్మముపై మనము నిలవదలచినచో ధార్మిక బోధనలను కూడ మనము పాటించవలసి యుండును. మేము ముస్లింలము, ధర్మముపై నిలిచియున్నామని ప్రకటించినచో నిబంధనలను పాటించుట కూడ తప్పనిసరి. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములను పాటించుట కూడ తప్పనిసరి. లజ్జత విశ్వాసములోని భాగమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి.

(సహీ బుఖారి, కితాబుల్ ఈమాన్, బాబ్ ఉమూరుల్ ఈ మాన్ హదీస్ 9)

కనుక మన విశ్వాసమును రక్షించుకొటనుకు లజ్జతతో కూడిన వస్త్రధారణ, ముసుగు తప్పనిసరి. ప్రగతి చెందిన దేశము స్వాతంత్ర్యము, ప్రగతి పేరున తమ లజ్జతను వీడుచున్నచో దీనికి ముఖ్య కారణము వీరు ధర్మము నుండి దూరము వెళ్ళడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి బైఅత్ చేసిన అమ్మాయి, ఒక అహ్మదీ స్త్రీ, పురుషుడు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తానని ప్రతిజ్ఞ చేసినప్పుడు ధార్మిక బోధనానుసారము నడుచుకొన్నప్పుడే ప్రాధాన్యతనిచ్చినట్లు అగును. ప్రతి విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పష్టముగా వివరించుట కూడ మన అదృష్టమే. ఈ అసభ్యత, నిర్లజ్జత గురించి ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

యూరప్ ప్రజల వలె ముసుగును వీడవలెనని ప్రజలు పట్టుబట్టుచున్నారు. కాని ఇది ఏ మాత్రము సమంజసము కాదు. స్త్రీల ఈ స్వాతంత్ర్యమే పాపములకు, నేరములకు మూలమగును. ఇటువంటి స్వాతంత్ర్యమును కొనసాగించుచున్న దేశముల ప్రవర్తనల స్థితిని అంచనా వేయుము. ఈ స్వాతంత్ర్యయము, ముసుగును వీడినందున వారి పవిత్రత, సభ్యత పెరిగినచో మేము తప్పిదములో యున్నామని అంగీకరించెదము. స్త్రీ, పురుషులు యవ్వనములో యున్నప్పుడు, ఆపై స్వతంత్ర్యము, విచ్చల విడిగా యున్నచో వారి సంబంధములు ఎంత ప్రమాదకరముగా మారునో గమనించుము. వంకర చూపులు చూచుట, మనో వాంచలకు లోనగుట మానవుని బలహీనత. ముసుగు ధరించినను పాపములు జరుగుచున్నచో స్వతంత్ర్యములో ఇంకా ఏమియు జరుగును?. ముక్కుతాడు లేని గుర్రముల వలె మారిన పురుషుల స్థితిని గమనించుము. దైవ భీతి లేదు, అంతిమ దినముపై నమ్మకము లేదు. ప్రాపంచిక అభిరుచులను తమ దేవుళ్లుగా మలుచుకున్నారు. ఈ స్వాతంత్ర్యము కన్న ముందు, ముసుగును విడిచిపెట్టే ముందు పురుషుల ప్రవర్తనలను చక్కదిద్దుము. చివరికి తమ మనో భావాలకు లోను కాకుండా యుండేంత శక్తి అయినా పురుషులలో యుండవలెను. ఆ తదుపరి ముసుగు అనివార్యమా? , కాదా? అని చర్చించుము. కాని ప్రస్తుత పరిస్థితిలో స్వాతంత్ర్యము, ముసుగును వీడుటపై పట్టుబట్టుట మేకలను పులుల ముందు వేయుటయే అగును. వీరికేమైనది?. ఒక విషయ ఫలితమును వీరు గమనించడం లేదు. స్త్రీలను ముసుగు లేకుండా వారి ముందు పంపుటకు పురుషుల స్థితి సంస్కరించబడినదా? అని తమ వివేకంతో ఆలోచించవలెను.

(మల్ఫూజాత్, సంపుటి7, పుట 134-135, ప్రచురణ 1985, లండన్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2227) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ ఇలా తెల్పుచున్నాడు. ముగ్గురు వ్యక్తులతో నేను ప్రళయం దినమున తగాద పడుతాను. ఒకరు నా పేరుతో ఒకరికి వాగ్దానం చేసి ఆ వాగ్దానాన్ని నెరవేర్చక పోయిన వ్యక్తి, మరొకరు ఒక స్వతంత్ర వస్తువును విక్రయించి వచ్చిన ధనమును తనపై ఖర్చు చేసుకున్నవ్యక్తి, ఇంకొకరు ఒక వ్యక్తిని కూలికి పిలిచి, అతనితో పని పూర్తిగా చేయించుకొని అతని కూలిని అతనికి ఇవ్వకుండా కాలయాపన చేసిన వ్యక్తి.

(2259) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. ఒక రోజు నేను ఓ రసూలుల్లాహ్! నాకు ఇద్దరు పొరుగువారు ఉన్నారు. ఆ ఇరువురిలో నేను ఎవరికి బహుమానంను పంపవలెను? అని అడిగాను. అందుకు హుజూర్ (స) " ఆ ఇరువురిలో ఎవరి గుమ్మం నీ ఇంటికి సమీపంలో ఉంటుందో వారికి పంపుము" అని తెలిపారు.

(2261) హజ్రత్ అబూమూసా అష్రీ రజి ఇలా ఉల్లేఖించారు. నేను (యమన్ నుండి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. నాతో పాటు అష్అర్ తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులు కూడ ఉన్నారు. (వారు ఏదో యాచించడానికి వచ్చారు. కావున దానిని గూర్చి వారు ఆం హజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లంను అడిగారు) అప్పుడు నేను వీరు ఇద్దరు ఇలా అడుగుతారని నాకు తెలియదని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. మేము ఇలాంటి వారిని అనగా ఆపనిని గూర్చి ఆకాంక్షించే వారిని పనిలో పెట్టుకోము. (కథకుడు ఇలా తెలిపాడు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంభాషిస్తూ ) లన్ నస్‌తఅమిల అని గాని లేదా లా నస్‌తఅమిలు అని ఉండ వచ్చును. **(బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు నవంబర్ మాసపు మొదటి జుమా. సాంప్రదాయం ప్రకారం మొదటి జుమా రోజున తహ్రీఖే జదీద్ యొక్క నూతన సంవత్సరపు ప్రకటన చేయబడుతుంది. మరియు గత సంవత్సరంలో అల్లాహ్ తాలా కురిపించిన అనుగ్రహపు వర్షాల ప్రస్తావన కూడ కొనసాగుతుంది.

ఒక విశ్వాసి కేవలం ఆర్థిక త్యాగాన్ని చేసి ఆపై అల్లాహ్ తాలాతో నేను ఇంత ఆర్థిక త్యాగం చేశాను, కావున నీవు నీ ఉపదేశం ప్రకారం ఇప్పుడు నాకు 700ల రెట్లు రెట్టింపు చేసి ఇవ్వుము అడగాలని భావించకూడదు.

ఈ 88వ సంవత్సరం 31 అక్టోబర్‌కు ముగుస్తుంది. 1 నవంబర్ నుండి 89 వ సంవత్సరం ప్రారంభమవుతుంది. నేడు 89వ సంవత్సరం ప్రారంభమవుతుంది.

ఈ సంవత్సరం తహ్రీకే జదీద్ యొక్క ఆర్థిక వ్యవస్థలో 16.4 మిలియన్ ఫౌండ్ల ఆర్థిక త్యాగాన్ని జమాఅత్ సమర్పించింది. అల్ హందులిల్లాహ్.

ఈ వసూలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 1.1 మిలియన్ ఫౌండ్ల అధికముగా సమర్పించారు. అనగా 11లక్షల ఫౌండ్లు అధికముగా.

---

త్యాగపరంగా ఇండియా జమాఅత్‌లను చూసినచో మొదటి స్థానంలో కోయంబత్తూర్ తమిళనాడు, ఖాదియాన్, హైదరాబాద్, కరోలాయి, పత్తాపేరం, కాలికట్, బెంగుళూరు, మేళపాళం, కలకత్తా, కేరంగ్.

త్యాగపరంగా 10 రాష్ట్రాలను చూసినచో కెరళ, తమిళనాడు, కర్ణాటకా, జమ్ముకశ్మీర్, తెలంగాణ, ఒడిస్సా, పంజాబ్, బెంగాల్, ఢిల్లి, మహారాష్ట్ర.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 04 నవంబర్ 2022, (04 నబువ్వత్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

ఈ రోజు నవంబర్ మాసపు మొదటి జుమా. సాంప్రదాయం ప్రకారం మొదటి జుమా రోజున తహ్రీఖే జదీద్ యొక్క నూతన సంవత్సరపు ప్రకటన చేయబడుతుంది. మరియు గత సంవత్సరంలో అల్లాహ్ తాలా కురిపించిన అనుగ్రహపు వర్షాల ప్రస్తావన కూడ కొనసాగుతుంది. కావున ఈ క్రమంలోనే ఈ రోజు నేను విషయాలను ప్రస్తావించుతాను. అన్నిటికన్న ముందుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ప్రతి పనిని జరిపించుటకు, వాటి ఖర్చులను పూర్తి చేయుటకు డబ్బు అవసరం తప్పకుండా ఉంటుంది. ఈ విషయాన్ని వివరంగా తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. ప్రతి ప్రవక్త తమ లక్ష్యసాధన కోసం ధనత్యాగాన్ని ప్రోత్సహించారు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 233, ఎడిషన్ 1984) ఖుర్‌ఆన్ కరీంలో కూడ ఎన్నో విధాలుగా, ఎన్నో కోణాలలో విశ్వాసులకు ధన త్యాగాన్ని గూర్చి ప్రోత్సహించండం జరిగింది.

అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా ఈ విషయాన్ని తెలియజేశాడు. ధర్మం కొరకు మీరు ఏ త్యాగాలైతే చేస్తారో, మీ ధనమును ఖర్చుచేస్తారో అందుకు ప్రతి ఫలముగా అల్లాహ్ తాలా ఈ ఇహలోకంలో మరియు పరలోకములో కూడ బహుమానాలను అనుగ్రహించుతాడు. అల్లాహ్ తాలా ఎవరికి భాకీ ఉండదు.

అల్లాహ్ తాలా ఏ విధముగా అనుగ్రహిస్తాడు, ఎంతగా అనుగ్రహిస్తాడు అనే విషయాన్ని ఉదాహరిస్తూ ఒకచోట ఈ విధముగా తెల్పుచున్నాడు. మసలుల్లజీన యున్ఫిఖూన అమ్‌వాలహుం ఫీ సబీలిల్లాహి కమసలి హబ్బతిన్ అన్‌బతత్ సబ్అ సనాబిల ఫి కుల్లి సుంబులతిన్ మ్మిఅతు హబ్బతిన్ వల్లాహు యుజాఇఫు లిమయ్యాషాఉ వాసిఉన్ అలీమ్ (బఖ్రాహ్: 262) అనగా తమ సంపదను అల్లాహ్ ఆశయము కొరకు వినియోగించు వారికి ఒక ధాన్య భీజముతో పోల్చవచ్చును. ఒక ధాన్య బీజము ఏడు కంకులై, ఒక్కొక్క కంకి వంద ధాన్యపు గింజలకు కారణమగును. అల్లాహ్ తనకు ప్రీతి పాత్రుడైన వానికి అధికాధికమైన ఫలితమును అందించును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు.

కావున అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చుచేయునట్టి విశ్వాసుల ఉదాహరణ. అది కూడ స్వచ్ఛతతో దైవ మార్గంలో ఖర్చుచేయువారికి అల్లాహ్ తాలా భాకీ ఉండదు. వారికి ఈ ప్రపంచంలోనే అనుగ్రహిస్తాడు. మరియు పరలోకంలో కూడ అనుగ్రహిస్తాడు. నేటి కాలంలో అల్లాహ్ తాలా ధార్మిక విస్తరణ కోసం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని అవతరింపజేశాడు. ఆపై హుజూర్ (అ)ను విశ్వసించువారికి ధార్మిక వ్యాప్తి కొరకు , ఇస్లాం సందేశాన్ని అందజేయడం కోసం, ప్రపంచాన్ని ఏకేశ్వరుడైన అల్లాహ్ ముందు మోకరిల్లునట్లు చేయడం కోసం మీరు మీ బాధ్యతలను నెరవేర్చండి అని బాధ్యతను అప్పగించాడు. ఒకవేళ వారు స్వచ్ఛతతో అలా చేసినచో వారు అల్లాహ్ తాలా అనుగ్రహాలకు, బహుమతులకు వారసులు అవుతారు. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నమాజ్, ఉపవాసం మరియు అల్లాహ్ తాలాను స్మరించుకోవడం, అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేసిన ధనమునకు 700 రెట్టు అధికముగా తిరిగి ఇచ్చును. (సునన్ అబూ దావూద్, కితాబుల్ జిహాద్, బాబ్ ఫి తజ్ఈఫ్ అజ్జికర్ ఫీ సబీలిల్లాహి అజ్జవజల్, హదీస్ 2498) అనగా మీరు చేయునట్టి ఆర్థిక త్యాగాలతో పాటు ఇవి కూడ ముఖ్యమే. కావున ఈ హదీస్‌లో ఒక విశ్వాసి యొక్క లక్షణాన్ని తెలియజేస్తూ ఒక విశ్వాసి కేవలం ఆర్థిక త్యాగాన్ని చేసి ఆపై అల్లాహ్ తాలాతో నేను ఇంత ఆర్థిక త్యాగం చేశాను, కావున నీవు నీ ఉపదేశం ప్రకారం ఇప్పుడు నాకు 700ల రెట్లు రెట్టింపు చేసి ఇవ్వుము అడగాలని భావించకూడదు. అలా కాదు. వాటితో పాటు తమ ప్రార్థన ప్రామాణికాన్ని కూడ పెంచుకోవాలి. తమ మనస్సును కూడ చక్కదిద్దుకోవాలి. అల్లాహ్ తాలాను స్మరించుకుంటూ మీ నాలుకలను కూడ తడి చేసుకోవాలి. చెడుల నుండి పూర్తి దూరముగా ఉండాలి. ప్రత్యేకించి, కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఆర్థిక త్యాగాలు చేయాలి. ఆ తరువాత అల్లాహ్ తాలా ఎంతగా అనుగ్రహిస్తాడు అనగా కొన్ని సార్లు మానవుడే ఆశ్చర్యపోతాడు.

కొన్ని సార్లు అల్లాహ్ తాలా మన కొద్ది పాటి సత్కార్యములను స్వీకరించి చాలా అధికముగా అనుగ్రహిస్తాడు. ఫలితముగా ఆశ్చర్యము వేస్తుంది. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం. దీని ద్వారా అల్లాహ్ తాలా ఉనికిపై మనకు నమ్మకం పెరుగుతుంది. అతని వాక్యములపై గతంలో కన్న ఎక్కువ విశ్వాసం మనకు కల్గుతుంది. ఏది ఏమైనప్పటికి మొత్తానికి మానవుడు ప్రయత్నిస్తుండాలి. అంతేగాని మేము ఇంతగా ఆర్థిక త్యాగాలు చేస్తున్నము, మిగిలిన సత్కార్యముల అవసరం లేదు. అల్లాహ్ తాలా నన్ను తప్పకుండా అనుగ్రహిస్తాడు అని సంతోషించ కూడదు. ఆర్థిక త్యాగాలు చేయువారు తమ ఆధ్యాత్మిక స్థితిగతులను కూడ ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. అప్పుడే మనం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలకు నిజమైన వారసులము కాగలము.

అల్లాహ్ తాలా ఎల్లప్పుడు నిజమైన విశ్వాసులను అనుగ్రహించుగాకా!. అందుకు అసంఖ్యామైన ఉదాహరణలు జమాఅత్‌లో ఉన్నాయి. పూర్వీకుల ఉదాహరణలను మనము తెల్పడము లేదు. అల్లాహ్ తాలా అనుగ్రహిస్తాడనే నమ్మకం వారికి ఏ స్థాయిలో ఉండేది అనే విషయంలో పూర్వీకుల ఉదాహరణలు గలవు. నేడు ఏ విధముగా అనుగ్రహిస్తున్నాడు అనే ఉదాహరణలు కూడ ఉన్నాయి.

పూర్వ కాలంలో, పూర్వీకుల ఉదాహరణలలో హజ్రత్ రాబిఅ బస్రీ రహ్మా గారి ఒక ఘటన గలదు. వారికి ఎంతటి విశ్వాసం ఉన్నదో తెలుస్తుంది. ఒకసారి వారు ఇంట్లోనే కూర్చొని ఉన్నారు. అనుకోకుండా వారి ఇంటికి 20 మంది అతిథులు వచ్చారు. ఇంట్లో కేవలం రెండు రొట్టెలు మాత్రమే ఉన్నాయి. వారు వెంటనే తమ పని మనిషిని పిలిచిఈ రెండు రొట్టెలను కూడ ఏ భిక్షకుడికైన ఇచ్చిరా అని చెప్పింది. అల్లాహ్ తాలాపై వారికి ఉన్నటు వంటి నమ్మకం కూడ చిత్రవిత్రముగా ఉన్నది. అందుకు పని మనిషి కూడ బిత్తర పోయి తన మనస్సులో తాను ఈ పుణ్యాత్ములు కూడ అప్పుడప్పుడు మూర్ఖపు పనులు చేస్తుంటారు. ఇంటికి అతిథులు వచ్చారు. ఇంట్లో ఉన్నటు వంటి కొద్ది భోజనాన్ని కూడ భిక్షకుడి ఇచ్చిరమ్మని అంటున్నది. ఆమే అలా ఆలోచిస్తుండగానే, వెళ్ళుతుండగానే, లేదా ఇచ్చి రావచ్చును. కొంత సమయానికే బయటి నుండి ఒక పిలుపు వినబడింది. ఎవరో మహిళ వచ్చింది. ఎవరో సంపన్న కుటుంబానికి చెందిన ఒక మహిళ ఆమేను పంపించింది. ఆమే 18 రొట్టెలను తీసుకొని వచ్చింది. హజ్రత్ రాబిఅ బస్రీ రహ్మా గారు ఆ రొట్టెలు మావి కావు అని తిరిగి పంపించేశారు. ఆ పనిమనిషి మీరు వీటిని తీసుకోండి అని సలహా ఇచ్చింది. అందుకు హజ్రత్ రాబిఅ బస్రీ గారు లేదు లేదు అన్ని అన్నారు. ఆ పని మనిషి వీటిని అల్లాహ్ తాలా పంపించాడు కదా! అని నచ్చజెప్పింది. అయినా కూడ వారు ఇవి మావి కాదు అని సమాధానం ఇచ్చింది. ఆ పని మనిషి మరల వారితో వీటిని తీసుకోండి అని చెప్పింది. కాని వారు వినలేదు. కొంత సమయం తరువాత వారి పొరుగున ఉన్నటు వంటి మరొక సంపన్నురాలు తమ సేవకురాలిని పిలిచినీవు ఎక్కడికి వెళ్ళావు. రాబిఅ బస్రీ ఇంటికి 20 రొట్టెలను తీసుకొని పోవల్సింది. ఆ రొట్టెలు వారికి కాదు. వాటిని నేను మరొక చోటుకు పంపించ వలసింది అని అన్నారు. రాబిఅ బస్రీ గారు ఇలా అన్నారు. రెండు రొట్టెలను పంపుచున్నప్పుడు అల్లాహ్ తాలాతో 10 రెట్టు అధికముగా పంపించమని వ్యాపారం చేసుకున్నాను.

అందుకే రెండు రొట్టెలకు బదులుగా 20 రొట్టెలు రావల్సింది. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజిగారు ఈ ఘటనను ఇలా తెలిపారు. ఇందుకు వారు రజి ఖుర్ఆన్ మజీద్‌కు చెందిన అనేక సూక్తులను ఆధారముగా చూపారు. వాటి ఆధారముగా వారు రజి ఇలా తెలిపారు. కొన్ని చోట్ల ఒకటికి బదులుగా 10 అని, మరికొన్ని చోట్ల ఒకటికి బదులుగా 700ల రెట్లు అని ప్రస్తావించడం జరిగింది. ఈ ప్రతిఫలం చేయునట్టి సత్కార్యము యొక్క సమయ సందర్భమును అనుసరించి ఉంటుంది. అనగా ఒక సత్కార్యము ఏ సమయంలో, ఏ విధముగా చేయడం జరుగుతుంది?, ఎంత మేరకు త్యాగం చేయడం జరుగుతుంది?. త్యాగం చేయువారు ఏ స్థాయి వరకు త్యాగం చేస్తున్నారు. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి గారు ఇలా తెలిపారు. నేను ముందుగా తెల్పినట్లుగా హజ్రత్ రాబిఅ బస్రీ రహ్మా గారు ఇలా తెలిపారు. అల్లాహ్ ఇంతగా అనుగ్రహిస్తాడు. కాని మీరు అల్లాహ్ తాలాను పరీక్షించాలనే ఉద్దేశంతో ఇలా చేయకూడదు. (అల్ హఖాయిఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 1, పుట 420-421) అంతేగాని అల్లాహ్ తాలాను పరీక్షించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేయకూడదు. కేవలం అల్లాహ్ తాలాకు ప్రత్యేకిస్తూ, ఎప్పుడే స్వచ్ఛతతో త్యాగం చేసినా కూడ అల్లాహ్ తాలా అనుగ్రహించును. కావున ఎవరైతే అల్లాహ్ తాలా ధర్మం కొరకు త్యాగం చేస్తారో, అల్లాహ్ తాలా ప్రీతి కొరకు త్యాగం చేస్తారో వారే నిజమైన త్యాగం చేయువారు. హజ్రత్ రాబిఅ బస్రీ రహ్మా గారి ఉదాహరణ వారి వ్యక్తిగత అతిథులకు అని అనిపిస్తుంది కాని వారి వద్దకు కూడ ప్రజలు ధర్మాన్ని నేర్చుకోవడానికే వస్తుండేవారు. మొత్తానికి నేడు ధార్మిక లక్ష్యాలను పూర్తి చేయడం కోసం అల్లాహ్ తాలా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య శిష్యున్ని పంపించాడు. నేడు వారి ద్వారనే ఈ ప్రపంచంలో ఇస్లాం ప్రచార కార్యక్రమాలు, మానవసేవా కార్యక్రమాలు చేపట్టబడుచున్నాయి.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ ప్రతి సంవత్సరం కొన్ని మిలియన్ పౌండ్లను లిటరేచర్‌లను ప్రచురించడం కోసం ఖర్చుచేయడం జరుగుతుంది. మస్జిద్ నిర్మాణంలో, మిషన్ హౌజ్ నిర్మాణంలో, ఇతర ప్రణాళికల కోసం ఖర్చు చేస్తుంది. యూరప్ మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల అధిక ధనము ఆఫ్రికా, భారత్ మరియు ఇతర పేద దేశాలలో ఖర్చు చేస్తున్నారు. తమ దేశ ఖర్చులే కాకుండా వీరు తమ దేశ లక్ష్యయ సాధన కోసం కూడ ఖర్చు చేస్తున్నారు. నేడు ఎంతో విశృత స్థాయిలో ఖర్చుచేయడం జరుగుతుంది. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం. జమాఅత్ సభ్యులు త్యాగాలలో ముందుకు వస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు సరిగా లేకున్న కూడ ఆయాఖర్చులను పూర్తి చేస్తున్నారు. అల్లాహ్ తాలా కూడ వారికి నేడు గతంలోత్యాగాలు చేసిన వారికి అనుగ్రహించినట్లే అనుగ్రహిస్తున్నాడు.

పేద దేశాలలో ఉన్నవారు మరియు ధనిక దేశాలలో ఉన్నవారు. అందరికి వ్యక్తిగతమైన ఏదో అనుభవం ఎదురై ఉంటుంది. తమ అవసరాలను త్యాగం చేసి అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయువారు కూడ ఉంటారు. ఇలాంటి వారికి చెందిన కొన్ని ఉదాహరణలను నేనుమీ ముందు ప్రస్తావించెదను. ఫలితముగా అలా త్యాగం చేయువారితో అల్లాహ్ తాలా ఏ విధముగా వ్యవహరిస్తున్నాడో తెలుస్తుంది.

నూతన అహ్మదీయులు, అహ్మదియ్యత్‌ను స్వీకరించి, ఇస్లాంను స్వీకరించి కొద్ది కాలమే అయ్యింది. వారికి కూడ ఆర్థిక త్యాగం చేయాలనే కుతూహలం, ఉత్సాహం స్వయముగా పెరుగుతుంది. అందుకే వారికి ఆర్థిక త్యాగాల స్ఫూర్తి అర్థమయ్యింది.

లైబీరియా నుండి ప్రాంతీయ ముఅల్లిమ్ ముహమ్మద్ జాన్సన్ ఇలా తెలిపారు. గతంలో వీరు క్రైస్తవులు. ఆ తరువాత ఇస్లాంను స్వీకరించి ముఅల్లిమ్‌గా కొనసాగుచున్నారు. వారిట్లు తెలిపారు: మా ప్రాంతంలోని ఒక గ్రామంలో కొన్ని నెలల క్రితం ప్రచార కార్యక్రమము చేపట్టడం వలన ఆ గ్రామంలో జమాఅత్ స్థాపించబడింది. ఆ గ్రామానికి చెందిన ప్రజలు తమ ఇమాంతో పాటుగా జమాఅత్‌లో చేరినారు. ఇది ఒక చిన్న గ్రామం. ఆ గ్రామానికి మంచి రోడ్లుకూడ లేవు. వర్షాలు కురిసినచో ఆ గ్రామానికి చేరుకోవడం కూడ కష్టమే. తహ్‌రీకే జదీద్ చందా వసూలు క్రమంలోఇలా అన్నారు. ఆ గ్రామాన్ని మేము ఉద్దేశపూర్వకముగానే అనగా వచ్చే సంవత్సరం ఈ గ్రామ ప్రజలకు నచ్చజెప్పుదాం, తహ్‌రీకే జదీద్‌లో చేర్చుదాము అని వదిలి వేశాము. ముందుగా వీరందరు నూతన అహ్మదీయులు. మార్గం కూడ సరిగాలేదు. , గ్రామము కూడ చాలా చిన్నది. మరల ఇలా తెలిపారు. ఒకరోజు ఆ గ్రామ ఇమాం అబూబొకాయి గారు అకస్మత్తుగా టబ్‌మూయిన్ బర్గ్ మిషన్ హౌజ్‌కు చేరుకున్నారు. వారు రావడంతోనే కొన్ని డబ్బులు ఇచ్చారు. ఆపై ఇది జమాఅత్‌కు చెందిన 21 మంది సభ్యుల తహ్‌రీకే జదీద్ చందా అని అన్నారు. వారితో ఈ విషయం మీకు ఎలా తెలుసు?, దీనిని గూర్చి మేము మీకు చెప్పలేదు కదా! అని అడుగగా, అందుకు వారు నేను రేడియోలో జమాఅత్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా వింటాను. గత వారం మీరు తహ్‌రీకే జదీద్‌ను గూర్చి ఎంతో గొప్పగా పరిచయం చేశారు. దాని ప్రాధాన్యతను గూర్చి తెలిపారు. కావున నేను ఆ విషయాలను మన జమాఅత్ సభ్యులకు వినిపించాను. అందుకు జమాఅత్ సభ్యులు ఈ మొత్తాన్ని చందాగా చెల్లించారు. ఇలా అల్లాహ్ తాలా స్వయముగా వారి గుండెలలో ఈ విషయాన్ని నాటినాడు. పైగా ప్రభావాన్ని భావాన్ని కల్పించాడు. త్యాగపు స్ఫూర్తిని పుట్టించాడు.

గాంబియాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: ఒక గ్రామంలో తహ్‌రీకే జదీద్‌ను గూర్చి తెలియజేయడం జరిగింది. అందరు నూతన అహ్మదీయులే. ఒక 57 సంవత్సరాల వృద్ధ మహిళ సిస్టర్ ఫాతూ గారు 200ల డెలాసిలను తీసుకవచ్చి చందాగా చెల్లించారు. అక్కడి కరెన్సీ పేరు డెలాసి. ఆ మహిళ ఇలా అన్నారు. హుజూర్ అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జరిగినట్లు నేడు నిజమైన ఇస్లాం మరియు అహ్మదియ్యత్ సందేశాన్ని వ్యాపింపజేయుటకు ఇదొకటే మార్గం. మరల ఇలా అన్నారు. తమ కుటుంబ సభ్యుల కోసం భోజన అవసరాలను కొనుగోలు చేయడానికి ఈ నగదే ఉన్నది. ఆమే ధనవంతురాలు కాదు. రెండు వందల డెలాసీలను చెల్లించింది. మరల ఇలా అన్నారు. ఎందుకు ఇస్తున్నాను అనగా ఇస్లాం ప్రచారం కోసం ఈ ఆర్థిక అవసరాలున్నాయి. నేనునా ఆకలిని త్యాగం చేస్తాను. నేను ఈ నగదును చెల్లిస్తున్నాను. మరల ఇలా అన్నారు. అలా మాట్లాడుతుండగానే స్విట్జర్‌లాండ్‌లో ఉంటున్న ఆమే కుమారుని ఫోన్ వచ్చింది. అతడు 12,200ల డెలాసీలను పంపిస్తున్నట్లుగా తెలిపాడు. అందుకు ఆ మహిళ ఆ సమూహంలోనే ఇలా ప్రకటన చేసింది. అల్లాహ్ తాలా ఏ విధముగా అనుగ్రహించాడో చూడండి. ఆపై మరల ఇలా అన్నది. ఇప్పుడు నేను ఇంకా ఎక్కువ చందాను చెల్లిస్తాను. అందుకు అక్కడ ఉన్నటు వంటి వారు ఆశ్చర్యానికి గురైనారు. 6 నెలలు దాటింది. కుమారుడి నుండి ఉలుకు పలుకు లేదు. తల్లిని పట్టించుకున్నది లేదు. తల్లి డబ్బులు లేక దీన స్థితిలో ఉన్నది. కాని ఆ సమయంలో అలా జరిగింది. అల్లాహ్ తాలా ఎంతో గొప్పమహత్యాన్ని చూపాడు. ఫోన్ వచ్చింది. వెంటనే నగదు కూడ వచ్చింది. ఈ దృశ్యాన్ని చూసి ప్రజలు నిజంగా ఆశ్చర్యపోయారు. అహ్మదియ్యతే నిజమైన ఇస్లాం అని, మరణించే వరకు అహ్మదీయులుగానే ఉ

ంటామని అందరు వాగ్దానం చేశారు.

తంజానియాకు చెందిన వాయువ్వ దిశలో ఉన్నటు  వంటి ఫీటా రీజన్‌కు చెందిన ఒక జమాఅత్‌కు చెందిన ఘటన ఇది. అక్కడి ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. అబ్దుల్లాహ్ సాహెబ్ అనే ఒక యువకుడు ఉన్నాడు. కొన్ని నెలల క్రితమే అతడు బైఅత్ చేశాడు. ఒకరోజు అతడు జుమా ప్రసంగంలో  తహ్‌రీకే జదీద్‌ను గూర్చి విన్నాడు. కావున ఈ నెలయే తహ్‌రీఖే జదీద్ చందా వసూలు చేయడానికి చివరి నెల అని తెలిసింది. ప్రతి అహ్మదీయుడు తన స్థోమతకు అనుగుణంగా చెల్లించి దాని శుభములను పొందుటకు పాల్గొనాలి. అబ్దుల్లాహ్ సాహెబ్ వద్ద ఏ మాత్రం నగదు లేదు. అయినా కూడ వారు తదుపరి రోజు సాయంత్రం వరకు కొంతైన నగదును తహ్‌రీకే జదీద్‌లో చెల్లిస్తానని వాగ్దానం చేశాడు. మరుసటి రోజు అతడు పనిని వెదుకుంటూ బయటికి వెళ్ళాడు. ఒక వ్యక్తికి వ్యవసాయ పనికోసం ఒకకూలి మనిషి అవసరముండెను. అబ్దుల్లాహ్ సాహెబ్ గారికి అతడు పనికి పిలుచుకున్నాడు. వారు ఆ రోజంతయు చాలా కష్టపడ్డారు. వారికి అప్పగించిన పనిని సాధారణముగా రెండు రోజులలో పూర్తి చేస్తారు. కాని అబ్దుల్లాహ్ సాహెబ్ ఆ రోజు సాయంత్రానికే పని పూర్తి చేశాడు. అలా ఆ రోజు వారికి లభించిన నగదును చందా తహ్‌రీకే జదీద్‌లో చెల్లించుటకు వచ్చారు. ఆ ఘటనను విన్న తరువాత వారే స్వయముగా ఇలా అన్నారు. అల్లాహ్ తాలా నా సంకల్పంలో శుభమును కల్పించాడు. కేవలం అతడు తన అనుగ్రహంతోనే నాకు ఆర్థిక త్యాగం చేయు అనుగ్రహాన్ని కల్పించాడు. ఇలాంటిభావాలు కూడ కల్గుతుంటాయి.

ఆస్ట్రేలియాకు సమీపంలో సోలోమన్ ఐ లాండ్ అని దీవి గలదు. ఆస్ట్రేలియా మురబ్బి గారు ఇలా వ్రాసారు: సోలోమన్ ఐలాండ్ పర్యటనలో  ఒక శిక్షణ మరియు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించు క్రమంలో తహ్‌రీకే జదీద్ యొక్క ముగింపు ను గూర్చి ప్రజలకు చందాను చెల్లించు విషయంపై గుర్తుచేయడం జరిగింది. శ్రద్ధను కల్పించడం జరిగింది. ఈ క్రమంలో అక్కడ  ఒక మహిళ ఉన్నది. ఆమే  భర్త ముస్లిమేతరుడు. వారు ఇరువురు ఫోలిట్రీఫాంను నిర్వహిస్తున్నారు.  సెక్రటరీ తహ్‌రీకే జదీద్ గారు చందాను తీసుకోవడం కోసం వారి ఇంటికి వెళ్ళగా వారు అక్కడ లేకుండెను. వారి పిల్లలు తమ వద్ద ఉన్నటు వంటి కొద్ది మొత్తాన్ని చందాగా చెల్లించారు. ఆ మహిళ ఇంటికి వచ్చిన తరువాత వారి పిల్లలు సెక్రటరీ తహ్‌రీకే జదీద్ వచ్చారని చెప్పారు. అందుకు ఆ మహిళ వెంటనే సెక్రటరి ఇంటికి వెళ్ళి వెయ్యి డాలర్లను తహ్‌రీకే జదీద్ చందాగా చెల్లించారు. అందుకు సెక్రటరి గారు వారితో ఇలా అన్నారు. నేను అందరి నుండి చందాను వసూలు చేశాను. లీస్ట్‌ను కూడ తయారు చేసి ఇచ్చివచ్చాను. కావున వచ్చే సంవత్సరపు చందాగా దీనిని చెల్లించుము అని అన్నారు. అందుకు వారు అలా కాదు. నేను నా దేవునితో ఈ సంవత్సరమే ఇంత మొత్తం చెల్లిస్తానని వాగ్దానం చేశాను. కావున దీనిని ఈ సంవత్సరపు చందాగానే పరిగణించండి అని అన్నారు. కావున ఆమే తెల్పడం వలన మరొసారి లీస్ట్‌ను తయారు చేసి రాత్రికి రాత్రియే కేంద్రానికి సమాచారాన్ని అందించడం జరిగింది.

మరల అల్లాహ్ తాలా ఏ విధముగా రెటింపు చేసి చెల్లిస్తాడో ఆ దృశ్యాన్ని కూడ చూడండి.

గనీకనాకరీకి చెందిన ముబల్లిఫ్ గారు ఇలా వ్రాసారు: ఇక్కడ కాఫిల్యా అనే ఒక గ్రామం గలదు. మిష్నరీ గారు అక్కడి జుమాలో తహ్‌రీకే జదీద్‌ను గూర్చి ప్రజలలో శ్రద్ధను కల్పించారు. ఆ తరువాత వ్యక్తిగతంగా ఒక్కొక్కరి ఇళ్ళకు కూడ వెళ్ళారు. ఒక నూతన అహ్మదీయుడు ముహమ్మద్ సిలా గారు కలిసారు. వారికి చందా చెల్లించమని చెప్పగా అందుకు వారు వెంటనే తన జేబులో ఉన్నటు వంటి 10వేల గెనియన్ ఫ్రాంక్‌లను  తహ్‌రీకే జదీద్ చందాలో చెల్లించారు.  ఆపై ఇలా అన్నారు. ఇవే నా వద్ద ఉన్నవి. దీనితో నేను మధ్యాహ్నం మరియురాత్రికి సరిపడు భోజనాన్ని కొనుగోలు చేయాలి. కాని నేను ఈ రోజు అల్లాహ్ మరియు అతని ప్రీతి కోసం ఆకలితోనే ఉంటాను. ఆ తరువాత నాలుగు రోజులకు ఆ వ్యక్తి నుండి మిష్నరీ గారికి ఫోన్ వచ్చింది. ఇలా అన్నాడు. అల్లాహ్ తాలా నా త్యాగాన్ని స్వీకరించాడు. ఇలా అన్నాడు. నేను ఒక మైనింగ్ కంపెనీలో డ్రైవర్ కోసం ఇంటర్వ్యూ ఇచ్చాను. ఇక్కడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నాకు 5.5 మిలియన్ గనీ ఫ్రాంక్‌లను నెలవారి జీతంగా 5 సంవత్సరాల కోసం కాంట్రాక్ట్‌గా ఉద్యోగాన్ని కల్పించారు. ఈ వి ధముగా అల్లాహ్ తాలా ఎన్నో వేల రెట్లను పెంచి నాకు అనుగ్రహించాడు. సంవత్సరపు చందాగా వారు 10వేలను చెల్లించారు.  కాని రెట్టింపు మాత్రం ఒక సంవత్సరానికి 700 రెట్లకు మించి 6600 రెట్లు గా అనుగ్రహించాడు. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. నేను కోరినచో ఇంతకు రెట్టింపు కూడ చెల్లించెదను. కావున ఇక్కడ అందుకు మించిన రెట్టింపు గలదు.

మరల నైజేరియాకు చెందిన సదర్ లజ్నా ఇలా వ్రాసారు: అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నైజేరియాకు చెందిన లజ్నా ఇమా అల్లాహ్ మొదటి మూడు రోజుల జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.  చాలా మంది మహిళలు పాల్గొన్నారు. అందులో తహ్‌రీకే జదీద్‌ను గూర్చి కూడ అనగా సంవత్సరం పూర్తి కావడానికి కొన్ని రోజులే ఉన్నాయని కావున చేసిన వాగ్దానాలను త్వరత్వరగా నెరవేర్చాలని వారికి తెలియ జేయడం జరిగింది. మరల ఇలా తెలిపారు. ఆ సమయంలోనే లజ్నా చందాను చెల్లించడం ప్రారంభించారు. ఇప్పుడు మీకు తెలియ జేశాము ఇంకా సమయం ఉన్నది అని కూడ అన్నాము. అందుకు వారు లేదు లేదు మేము ఇప్పుడే చెల్లిస్తాము అని అన్నారు. వారిని చూసి మిగిలిన మహిళలు కూడ చెల్లించారు. వారందరు చందా చెల్లించగా చాలా పెద్ద నగదు ఏకమైనది.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రపంచంలో సుమారు అన్నిచోట్ల మహిళలు తమ సంఖ్యా పరంగా వారు తమ చందాను చెల్లిస్తున్నారు. ఎవరితో వెనుకకు ఉండడం లేదు. కొన్ని దేశాలలో కొన్ని సార్లు యువకులకు, వృద్ధులకు మహిళలు  ముందుకు వచ్చి  చెల్లిస్తున్నారు కావున మీరు కూడ చెల్లించండి అని శ్రద్ధను చూపవలసి ఉంటుంది.

రష్యా నుండి సేయింట్ పీటర్ బర్గ్ ముబల్లిఫ్ గారు ఇలా వ్రాసారు: అర్షాన్ బెయక్ గారు రష్యాకు చెందిన ఒక రాష్ట్రానికి చెందిన వారు. గత సంవత్సరం నేను తహ్‌రీకే జదీద్ యొక్క నూతన సంవత్సరాన్ని ప్రకటించినప్పుడు అర్షాన్ గారు నేను తహ్‌రీకే జదీద్‌లో 1000 రుబెల్‌ను చందాగా చెల్లిస్తాను అన్నారు. వారు గత సంవత్సరం ఆ వాగ్దానాన్ని చెల్లించారు. ఇప్పుడు వారు ఇలా అన్నారు. నేను ఈ సంవత్సరం 10వేల రుబెల్‌ను చందాగా చెల్లిస్తాను. ఆపై వారు తమ వ్యాపారంను గూర్చి తెల్పుచూ ప్రారంభిస్తున్నట్లుగా  చెప్పారు. మొత్తానికి వారు జులైలోనే తమ 10,000 వాగ్దానాన్ని కూడ చెల్లించారు. రష్య పరిస్థితులు కూడ యుక్రేన్ యుద్ధం వలన చాలా క్లిష్టముగా ఉన్నవి. అందువలన రుబెల్ విలువ చాలా వరకు పడిపోయింది. అయినా కూడ వారు తమ వాగ్దానాన్ని చెల్లించారు. ఈ 10,000 రుబెల్‌లు 178 యురోలకు సమానం.  కాని అక్కడి పరిస్థితుల దృష్ట్యా అది చాలా పెద్ద మొత్తం. వారు ఆ మొత్తాన్ని చెల్లించిన తరువాత ఇలా అన్నారు. అవియే గాకుండా నేను మరో 500ల రుబెల్‌ను చెల్లిస్తాను. అలా వారు ప్రతిరోజు 500 రుబెల్‌ను చెల్లిస్తూ వచ్చారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నా వ్యాపారంలో ఎంత శుభములు కలిగాయనగా, పరిస్థితులు క్లిష్టముగా ఉన్నప్పటికి నాకు మాత్రం చాలా ఎక్కువగా ఆదాయం వస్తుండేది. ఆ తరువాత వారు ఒక వెయ్యి రుబెల్‌ను ప్రతి రోజు చెల్లిస్తూ వచ్చారు.

మర్వా కేమ్రాన్ యొక్క ఉత్తర దిశలో ఉన్నది. అక్కడి ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు: ఇది కూడ పేదల విశ్వాస పటిష్టత, మరియు చందాల శుభములను గూర్చిన మరొక సంఘటన. అబ్దుల్లాహ్ సాహెబ్ గారు నూతన అహ్మదీయులు. పూర్తిగా పేదవారు. ఇలా వ్రాసారు. గత సంవత్సరం తహ్‌రీకే జదీద్ చందా కోసం సగం బకేట్ అనగా 5 కిలోల మక్కజోన్నలను ఇచ్చారు. మరల ఇలా వ్రాసారు.  ఆ కారణంగా అల్లాహ్ తాలా నాకు 5 బస్తాల మక్కజోన్నలను అనుగ్రహించాడు. 350 కిలోలు.  70 శాతం రెట్టింపు లభించింది. ఈ సంవత్సరం చాలా ఇబ్బందులలో ఉన్నాడు. ఎరువుల ధరలు పెరిగాయి. ధరలు పెరిగాయి. కొనుగోలు చేయలేక పోతున్నారు. పంటలు ఎక్కడ సరిగా పడవో అనే భయం పట్టుకున్నది. మరల ఇలా వ్రాసారు. నేను నాకు సాధ్యమైనంతగా కష్టపడ్డాను. అల్లాహ్ తాలా ఎంతగా శుభములను కురిపించాడనగా ఈ సంవత్సరం వారి పంటలో గత సంవత్సరానికి రెట్టింపు పంట పండింది. ఫలితముగా వారు తహ్‌రీకే జదీద్ చందాలో 70 కిలోల ఒక బస్తా మక్కజొన్నలను చెల్లించారు. మరల ఇలా తెలిపారు. తహ్‌రీకే జదీద్ చందా శుభముల వలన  అల్లాహ్ తాలా నా కష్టానికి పంటలో చాలా శుభములను ఇచ్చాడు అని నా కుటుంబ సభ్యులకు కూడ తెలిపాను.

గాంబియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు: చిన్న చిన్న సంఘటణలే అయినా పేద అహ్మదీయుల కోసం చాలా ప్రధానమైనవి. ఒక గ్రామానికి చెందిన ఒక మిత్రుడు పాథే సీసే  గారు వీరు 2014లో బైఅత్ చేశారు. వీరు ఇలా తెలిపారు. జమాఅత్‌లో చేరడానికి ముందు నాకు ఏ పని ఉండేది కాదు. ఎన్నో

సార్లు ఉద్యోగం కోసం ప్రయత్నించాను. కాని ఎలాంటి ప్రయోజనం లేకుండెను. మరల ఇలా వ్రాసారు. జమాఅత్‌లో చేరాను. చందాలను చెల్లిస్తున్నాను. ఇతర జమాఅత్ కార్యక్రమాలలో ప్రచారం చేయుటలో పాల్గొనేవాడిని. ఫలితముగా ఇప్పుడు వారు రెండు చోట్ల ఉద్యోగం చేస్తున్నారు. పనిలేకుండా పోవడం. ఖాళిగా ఉండడం చాలా కష్టముగా ఉండేది. ఇల్లు లేదు. ఇప్పుడు వారు ఒక మంచి ఇంటిని నిర్మించుకున్నారు. జమాఅత్ వారికి సహాయం చేసిందని ప్రజలు భావిస్తుంటారు. అందుకు వారు జమాఅత్ వారు సహాయం చేయలేదు. చందాలు ఇవ్వడం వలన అల్లాహ్ తాలా శుభములను కల్పించుతూ నాకు సహాయంను అందించాడు అని సమాధానం ఇస్తూ వస్తున్నారు.

ఇండోనేషియా అమీర్ గారు కూడ ఇలా వ్రాసారు: ఒక అహ్మదియ్య మిత్రుడు ఉన్నాడు. వారికి ఒక ఫ్యాక్టరి ఉన్నది. పరిస్థితులు అనుకూలంగా లేకుండెను. తహ్‌రీకే జదీద్‌ను గూర్చి గత సంవత్సరం కొన్ని సంఘటనలను వినిపించినప్పుడు , నూతన సంవత్సరపు ప్రకటన చేసినప్పుడు వారిపై చాలా మంచి ప్రభావం పడింది. చాలా ప్రభావితుడైనాడు. వారు వెంటనే తహ్‌రీకే జదీద్ కొరకు గత సంవత్సరం కంటే రెట్టింపు వాగ్దానంను వ్రాయించారు. ఆ వాగ్దానాన్ని కూడ వెంటనే చెల్లించారు. మరల ఒకవారం తరువాత వెంటనే అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. వారి వ్యాపారంలో రెట్టింపు లాభం వచ్చింది. ఆ విధముగా అంతకు ముందు ఏ కంపెనీ వారితో వ్యాపారం చేసిందో ఆ కంపెనీ తిరిగి ఒప్పందం చేసుకున్నది. చాలా పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుంది. మరల ఇలా తెలిపారు. ఈ సంవత్సరం నా కంపెనీ ఆధాయం గత సంవత్సరాల కంటే చాలా రెట్లు అధికమైనది.

జర్మనీ నుండి ముబల్లిఫ్ గారు ఇలా వ్రాస్తున్నారు. వేజ్‌బాన్ కు చెందిన ఒక మహిళను ఉద్యోగం నుండి తొలిగించారు. ఆధాయం నిలిచిపోయింది. భర్తను పిలిపించాలి. కాని స్పాన్సర్ చేయలేని పరిస్థితి. తన సోదరుడితో తన ఇబ్బందిని గూర్చి చెప్పింది. అందుకు వారు మంచిది. అందుకు పరిష్కారం దుఆ చేయడం, చందాలు చెల్లించడం, ఆర్థిక పరమైన త్యాగాలు చేయడం అని చెప్పారు. అందుకు ఆమే తన ఆభరణాలను విక్రయించి చందాలను చెల్లించింది. నాలుగు రోజుల తరువాత ఉద్యోగం నుండి సమాచారం వచ్చింది. పర్మినెంట్‌గా మీకు ఉద్యోగాన్ని కల్పిస్తున్నాము. రెండు వేల యూరోలు మీకు జీతం ఉంటుంది. ఇప్పుడు వారు తమ భర్తను కూడ పిలిపించుకోవచ్చును.

ఇండియా నుండి వకీలుల్ మాల్ గారు ఇలా వ్రాసారు. ఇక్కడికి ఒక మిత్రుడు తహ్‌రీకే జదీద్ ఆర్థిక త్యాగంలో ముందుండే వారు. వారికి బడ్జెట్‌ను పెంచమని సూచించడం జరిగింది. అందుకు వారు ఎంత పెంచవలెను? అని అడిగారు. అందుకు మీ సౌకర్యాన్ని బట్టి అని సమాధానం ఇచ్చాము. కాని వారు ముబల్లిఫ్ గారి లేదా కేంద్రియ ప్రతినిధి గారితో మీరే చెప్పండి అని అడిగారు. అందుకు 10 లక్షల రూపాయలను పెంచండి అని చెప్పాము. వారు అంతకు ముందే 5 లక్షల రూపాయలను చందా చెల్లించారు. మొత్తానికి వారు వాగ్దానాన్ని పెంచారు. ఆపై ఆ వాగ్దానాన్ని కూడ చెల్లించారు. ఆ తరువాత వారు ఇలా అన్నారు. నా ఇల్లు ఒకటి రిజిస్ట్రేషన్ కావడం లేదు. చాలా పెద్ద నష్టం జరిగే అవకాశం ఉండెను. కాని చందాను పెంచడం వలన కొన్ని రోజుల తరువాతయే వాయిదా పడినా నా పని పూర్తి చేయబడింది. అల్లాహ్ తాలా చాలా పెద్ద నష్టాన్ని నుండి నన్ను కాపాడినాడు. అల్లాహ్ తాలా ధనవంతులకు భాకీ ఉండడు. పేదవారికి భాకీ ఉండడు.

ప్రతి ఒక్కరికి వారిని బట్టి అనుగ్రహిస్తాడు. ఇండియా నుండి వకీలుల్ మాల్ గారు ఇలా వ్రాసారు: కశ్మీర్‌కు చెందిన ఒక డాక్టర్ ప్రొఫేసర్ గారు ఉన్నారు. వారు షేరే కశ్మీర్ యూనివర్సిటిలో ప్రొఫేసర్‌గా పని చేస్తున్నారు. వాగ్దానాలను పూర్తి చేసినారు. ఆ తరువాత వారు ఇలా తెలిపారు. నాకు పధోన్నతిని కల్పించి ఏగర్ నోమిలో ప్రొఫేసర్ కమ్ చీఫ్ సైనిస్టిట్‌గా బాధ్యతలు అప్పగించారు. చాలా రెట్లు జీతాన్ని పెంచారు. అందుకు వారు తమ తహ్‌రీకే జదీద్ వాగ్దానాన్ని కూడ పెంచారు.

మారిషేస్‌కు చెందిన ఒక మహిళ ఇలా తెలిపారు. గత సంవత్సరం తహ్‌రీకే జదీద్‌ను ఆధారం చేసుకొని వారిబంధువుల సంఘటనలను విన్న తరువాత నా భర్త నాతో మన స్థోమతకు మించి మనం వాగ్దానం చేయాలి అని అన్నారు. అందుకని 75వేల మారిషేస్ రూపాయలను వాగ్దానం చేయడమైనది. మరల ఇలా తెలిపారు. ఆ సమయంలో నా భర్త ఒక మెడికల్ కంపెనీలో పని చేస్తున్నాడు. గత మూడు సంవత్సరాలలో నాభర్త జీతం చాలా తక్కువ మొతాదులోనే పెరిగింది. కాని వారు వాగ్దానం చేసిన తరువాత వారికి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశం లభించింది. ఆ రోజులలోనే నా భర్త వారి తల్లిగారికి 1000 రూపాయలను బహుమానంగా ఇచ్చాడు. ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ ఇవ్వవలసి ఉండెను. ఎక్కడైతే ఇంటర్వ్యూను నిర్వహిస్తున్నారో అక్కడ వారికి ఉద్యోగం దొరుకుతుందని,అంతేగాకా నేను వాగ్దానం చేసిన దానికి ఇంచుమించుగా జీతం లభిస్తుంది అని గట్టి నమ్మకం ఏర్పడింది. మొత్తానికి ఇంటర్వ్యూ జరిగింది. ఉద్యోగంలోచేరారు. కంపెనీ వారు 76 వేల జీతాన్ని నిశ్చయించారు. మరల ఇలా అన్నారు. తల్లిగారికి ఇచ్చిన వెయ్యి రూపాయలనుకూడ అల్లాహ్ తాలా తిరిగి నాకు ఇచ్చివేశాడు.

బంగ్లాదేశ్‌కు చెందిన ముబల్లిఫ్ ఇలా వ్రాసారు: ఇక్కడి ఒక మిత్రుడికి కరోన సమయంలో చాలా నష్టం వాటిల్లింది. చందాలు చాలా వరకు భాకీ పడ్డారు. తహ్‌రీకే జదీద్ వంటి చందాలను గూర్చి గుర్తు చేయడం జరిగింది. అందుకు వారు తన భార్య దాచుకున్న నగదు 11500ల టాకా ను చందాగా చెల్లించారు. అయినా కూడ ఇంకా సగం భాకీ ఉన్నది. మొత్తానికి వారు ఇలా అన్నారు. ఈ నెల చివరిలో వారి భార్య మిగిలిన చందాను కూడ తీసుకవెళ్ళండి అని సమాచారంను పంపింది. మా బృందం వారి ఇంటికి వెళ్ళగా వారు చేసిన వాగ్దానానికి మూడు రెట్లు అధికముగా చందా చెల్లించారు. లాజిమి చందాలను కూడ చెల్లించారు. అంతేగాకా వారు ఎప్పటి నుండో కోరుకుంటున్న ఆశను కూడ అల్లాహ్ తాలా కొద్ది రోజుల క్రితమే నెరవేర్చినాడు అని శుభవార్తను కూడ తెల్పింది. చాలా కాలం నుండి వారు ఇంటి నిర్మాణం కోసం కొంత భూమిని కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వారు చందా చెల్లించిన రోజు నుండి అల్లాహ్ తాలా వారికి మహత్యము ద్వారా ఒక ఇంటిని నిర్మించుకోవడానికి ఒక ప్లాట్‌ను కొనుగోలు చేయు భాగ్యాన్ని కల్పించాడు. ఆధాయం కూడ పెరిగింది. చందాలను కూడ చెల్లించారు. అల్లాహ్ తాలా ఆస్థులను సంపాదించుకునే అవకాశాన్ని కల్పించాడు.

బుకీనాఫాసూకు చెందిన ఒక మిత్రుడు టీచర్ పని చేస్తున్నాడు. ఇలా తెలిపాడు. వాహనాన్ని కొనుగోలు చేయు భాగ్యం లభించినందుకు ఇతర టీచర్లు వారితో ఇలా అన్నారు. మేము కూడ టీచర్లమే కదా! మేము కొనుగోలు చేయలేక పోతున్నాము. ఖచ్చితముగా ఇతనికి జమాఅత్‌యే సహాయం చేసి ఉంటుంది. మరల ఇలా అన్నారు. జమాఅత్ నాకు ఎలాంటి సహాయం చేయలేదు. నేను చందాలను చెల్లించడం వలన అల్లాహ్ తాలా నా సంపాదనలో వృద్ధిని కల్గించాడు అని సమాధానం ఇచ్చాను. మరల ఇలా అన్నారు. విద్యార్థి దశనుండే నాకు చందాలు ఇచ్చే అలవాటు ఉండేది. అల్లాహ్ తాలా కూడ నాకు ఎల్లప్పుడు అనుగ్రహిస్తూనే ఉన్నాడు.

జర్మనీ జమాఅత్‌కు చెందిన ఓస్నా బరేక్ గారు ఇలా అన్నారు. వారు ఇలా వ్రాసారు. తహ్‌రీకే జదీద్ ఆంశంపై ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాము. మరల ఇలా తెలిపారు. పెంచిన 500ల యూరోలను నేను చెల్లించడానికి వెళ్ళినప్పుడు రసీద్ బుక్ అయిపోయిందని నాతో అన్నారు. అందుకు నేను తిరిగి వెళ్ళాను ఆ డబ్బును పనివారికి ఇచ్చాను. రాత్రి ఒక కల చూశాను. కలలో వారు నన్ను చూశారు. వారు ఇలా తెలిపారు. మిరు నాతో ఇలా అన్నారు. అనగా నేను ఆ వ్యక్తితో ఇలా అన్నాను. నాకు 5000 యూరోలు కావాలి. మరల ఇలా తెలిపారు. నాకు అర్థమైపోయింది. అనగా తహ్‌రీకే జదీద్ చందా. భార్యకు కలను వినిపించగా వారు కూడ 5000ల యూరోలను చెల్లించాలి అని అన్నది. మరల ఇలా అన్నారు. కొన్ని రోజుల తరువాత కరోన హెల్ప్‌కు చెందిన నా అకౌంట్‌లో 22000లకు పైబడిన నగదు జమా అయింది. అలా వస్తుందని ఎన్నడు ఊహించలేదు.

కెనడా నుండి ఒక మహిళ ఇలా వ్రాసారు. ఆర్థిక సమస్యలు ఎదురైనాయి. చాలా ఇబ్బందులు ఎదురైనాయి. చేసిన వాగ్దానాలను ఏ విధముగా చెల్లించాలి.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

చాలా చింతన ఉన్నది. దుఆలు కూడ చేస్తున్నాను. నేను సదుద్దేశమును కల్గియున్నాను. కాని అవకాశాలు దూరం నుండి కూడ కనిపించడం లేదు. చాలా దుఆలు చేశాను. ఆ తరువాత ఏమైంది?. మరల ఇలా తెలిపారు. ఒక రాత్రి నా కుమార్తే తన జనన పత్రమును వెదుకుతుంది. ఒక పాత పర్సు ఆమెకు దొరికింది. మరల ఇలా అన్నారు. 8 సంవత్సరాలకు పూర్వం అమెరికాకు వెళ్ళారు. అమెరికా వెళ్ళడానికి ముందే నేను అక్కడి ఖర్చుల కోసం కొంత నగదును దాచి పెట్టాను. దానిలో నుండి కొంత డబ్బు మిగిలింది. ఆ డబ్బును నేను అందులోనే దాచిపెట్టాను. ఆపై మర్చిపోయాను. నేను ఆ పర్సును చూడగా నేను వాగ్దానం చేసినంత డబ్బుయే అందులో ఉన్నది. అనగా అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ అనుగ్రహిస్తాడు.

గనీకనాకరీకి చెందిన సదర్ గారు ఈ విధముగా వ్రాసారు. ఒక పేద అహ్మదీ మహిళ. చిన్న చిన్న వస్తువులను అమ్ముతూ తన జీవనాన్ని పోషించు కుంటుంది. తహ్రీకే జదీద్ దశక కార్యక్రమాలలో వారి ఇంటికి వెళ్ళాము. ఆ మహిళకు కూడ తహ్రీకే జదీద్ చందాను చెల్లించమని తెలిపాము. అందుకు ఆమే ఈ చిన్న పాటి పనిలో ఆధాయం సరిగా రాక చాలా ఇబ్బందులు పడుతున్నాను. అప్పు తీసుకొని ఈ వ్యాపారాన్ని నడిపిస్తున్నాను. ఆధాయం సరిగా లేదు. అప్పు తీర్చలేక పోతున్నాను అని తెల్పింది. మొత్తానికి ఆమెకు నచ్చజెప్పాము. దుఆలు చేయమని కోరాము. అందుకు ఆ మహిళ తన వద్ద ఉన్నటు వంటి 20000 ఫ్రాంక్ గిని మొత్తాన్ని చందాగా చెల్లించారు. నిజానికి ఆమే పేద మహిళ. పేదరికంతో పోరాడుతుంది. ఆమే కోసం అది చాలా పెద్ద నగదు. కొన్ని రోజుల తరువాత మన మిష్నరీ గారు ఏదో పని మీద అటు వైపు వెళ్ళినప్పుడు ఆ మహిళను కలవడానికి వెళ్ళారు. ఆ మహిళను కలిసినప్పుడు ఆమే భావోద్వేగానికి గురైన గొంతుతో సంతోషంగా ఇలా అన్నది. అల్లాహ్ తాలా నా సమస్యలన్నింటిని దూరం చేశాడు. నా చిన్నపాటి వ్యాపారం చాలా మంచిగా నడుస్తుంది. నా అప్పు కూడ తీరిపోయింది. ఇవన్నియు ఆ ఆర్థిక త్యాగాల వలనే సాధ్యమైయ్యాయి.

రష్యాకు చెందిన తాతరిస్తాన్ ప్రాంతపు ఒక మిత్రుడు ఫరీద్ ఇబ్రాహీంఏఫ్ గారు ఇలా తెలిపారు. గత సంవత్సరపు వేసవి కాలంలో నా ఫోన్‌తో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. నా బ్యాంక్‌కు చెందిన ఆన్‌లైన్ అకౌంట్‌లో నా ప్రయాణికుల నుండి నగదు వసూలు చేసిన తరువాత వర్తమాన ఖలీఫాగారు ఆర్థిక త్యాగాలను గూర్చి ఇచ్చిన జుమా ప్రసంగం స్వయముగా నా స్మార్ట్ ఫోన్‌కు కనెక్ట్ అయింది. ఇలా ఒక్కసారి కాకుండా పెద్ద మొత్తంలో నగదు నా అకౌంట్‌కు వచ్చిన ప్రతిసారి ఇలాగే జరిగేది. అప్పుడు నేను అల్లాహ్ తాలా తన ఉనికికి నిదర్శనాన్ని ఇస్తూ నాకు ఆ విషయాన్ని గుర్తు చేస్తున్నాడని గ్రహించాను. దీనిని నేకొక గొప్ప వరంగా భావిస్తున్నాను. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్‌లో పాల్గొని ఆర్థిక త్యాగాలు చేయు భాగ్యం లభించినందుకు. దానికి అదే జుమా ప్రసంగం వచ్చేది. లేదా ఏదేని ఉపదేశాలు వచ్చేవి వారి ఫోన్‌కు. దాని వలన వారికి చందా చెల్లించాలనే ఆలోచన కలిగేది.

మరల తంజానియాకు చెందిన ఒక స్వచ్ఛమైన మహిళ ఇలా తెలిపారు. జల్సా నుండి తిరిగి వెళ్ళుచున్న తరుణంలో వారికి తహ్రీకే జదీద్ చందా భాకీ ఉన్న విషయం గుర్తుకు వచ్చింది. కాని చెల్లించే మార్గము కనిపించడం లేదు. ఒక వ్యక్తి ఆ మహిళ నుండి అప్పు తీసుకున్నాడు. అతడు ఇచ్చినచో చందా చెల్లిస్తాను అని ఎదురు చూడసాగింది. కాని అతడు ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదు. ఫోన్ కూడ ఎత్తడం లేదు. అనారోగ్యానికి గురైనది. మందుల ఖర్చులు కూడ రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. చాలా ఆందోళనకు గురి కాసాగింది. పిల్లల స్కూల్ ఫీజులను కూడ చెల్లించాలి. అందుకని పిల్లలకు దుఆలు చేయమని చెప్పింది. మరల ఇలా తెలిపారు. ఆ సమయంలోనే వారికి అజాన్ వినబడింది. అందుకు పిల్లలు నమాజ్ చదువుకొని వద్దాం పదా, దేవున్ని అడుగుదాం పదా అని వెళ్ళారు. అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ పిల్లల విశ్వాసాన్ని పటిష్టం చేస్తాడు. మన వద్ద డబ్బులేదు. అల్లాహ్ తాలా మన దుఆలను వింటాడు కదా!. అతని మనస్సులో కనికరం కల్గించినచో అతడు మన డబ్బులకు మనకు తిరిగి ఇచ్చివేయవచ్చును కదా! అని అనుకున్నారు. కావున తల్లి పిల్లలు అందరు వజూ చేసుకొని నమాజ్‌లో అల్లాహ్ తాలాతో దుఆ చేశారు. అల్లాహ్ తాలా కూడ ఎంతటి మహత్యమును చూపాడనగా నమాజ్ పూర్తి కాకముందే ఫోన్ మ్రోగసాగింది. ఈ ఫోన్ అప్పు తీసుకున్న వ్యక్తి చేస్తున్నాడు. ఆ వ్యక్తి ఇలా తెలిపాడు. నేను బస్‌స్టాప్‌లో నిలబడి వాగెన్ కోసం ఎదురు చూస్తున్నాను. ఇంతలోనే అజాన్ పిలుపు వినబడింది. దానికి తోడుగా నాకు మరొక పిలుపు వినబడింది. నాతో ఒకరు అంటున్నారు. ముందుగా అప్పును తీర్చుము. కావున నేను మీ డబ్బులను తిరిగి ఇచ్చివేయడానికి వచ్చాను. ఆ మహిళ ఆ పిల్లలు ఈ విషయాన్ని వినగానే వారి మనస్సులు అల్లాహ్ తాలా స్మరణతో నిండిపోయాయి. వారు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ఇలా అన్నారు. చూడండి మనం నమాజ్ చదవడం వలన మన డబ్బులు మనకు తిరిగి వచ్చాయి. ఆ తరువాత వారు తమ అవసరాలను కూడ తీర్చుకున్నారు.

సేయింట్ పీటర్ బర్గ్‌కు చెందిన ఒక వ్యక్తి అక్రం జాన్ సాహెబ్ గారు ఇలా తెలిపారు. నేను ఎల్లప్పుడు నా ఆర్థిక వృద్ధి కోసం దుఆలు చేసేవాడిని. తద్వారా అవసరం ఉన్నవారికి ఆర్థిక సహాయం చేయవచ్చును. ప్రత్యేకించి చందాలను చెల్లించ వచ్చును. ఎల్లప్పుడు చిత్రావిచిత్రమైన విధానంలో డబ్బులు వచ్చేవి. మరల ఇలా తెలిపారు. గత సంవత్సరం నా వద్ద మూడు వేల రూబెల్స్ తక్కువగా ఉండెను. చందా చెల్లించుటకు చివరి రోజు అది. పని చేస్తుండగా అనుకోకుండా నా వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారిలో ఒకరు నాకు ఒక వెయ్యి రూబెల్స్ ఇచ్చాడు. మరొకరు రెండు వేల రూబెల్స్‌లను ఇచ్చాడు. గతంలో ఇలా నాతో ఎన్నడు జరుగలేదు. ఎందుకనగా పని చేయడం వలన కేవలం 300ల నుండి 500 రూబెల్స్‌లు మాత్రమే లభించేవి. కావున నేను నా అధిక రాబడిని దేవుని మార్గంలోనే చేల్లిస్తాను.

స్వచ్ఛమైన మనస్సుతో ఆర్థిక త్యాగాలను చేయువారికి అల్లాహ్ తాలా అనుగ్రహిస్తాడు అని నేను వినిపించిన ఈ సంఘటనలు కొన్ని మాత్రమే.

ఈ సంఘటనల ప్రస్తావన తరువాత తహ్రీకే జదీద్ యొక్క నూతన సంవత్సర ప్రకటన కూడ చేస్తున్నాను. ఈ 88వ సంవత్సరం 31 అక్టోబర్‌కు ముగుస్తుంది. 1 నవంబర్ నుండి 89 వ సంవత్సరం ప్రారంభమవుతుంది. నేడు 89వ సంవత్సరం ప్రారంభమవుతుంది.

ఈ సంవత్సరం తహ్రీకే జదీద్ యొక్క ఆర్థిక వ్యవస్థలో 16.4 మిలియన్ ఫౌండ్ల ఆర్థిక త్యాగాన్ని జమాఅత్ సమర్పించింది. అల్ హందులిల్లాహ్. ప్రపంచంలో వేగంగా క్షీణించిన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికి ఈ వసూలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 1.1 మిలియన్ ఫౌండ్ల అధికముగా సమర్పించారు. అనగా 11లక్షల ఫౌండ్లు అధికముగా.

గతంలో మాధిరిగానే ఈ సంవత్సరం కూడ జర్మనీ జమాఅత్ ప్రపంచ వ్యాప్త జమాఅత్‌లో మొదటి స్థానాన్ని సాధించింది.

పాకిస్తాన్ కూడ త్యాగపరంగా చాలా ఆర్థిక త్యాగాన్ని సమర్పించింది. కాని ఆర్థిక మాంధ్యం ఏర్పడడం వలన రూపాయి విలువ పడిపోవడం వలన వెనుక స్థాయిలో ఉన్నది. ఒకవేళ త్యాగపరంగా చూసినచో అందరి కంటే ముందుగానే ఉన్నది. జర్మనీ ప్రథమ స్థానంలో ఉన్నప్పటికి తమ ప్రాంతీయ కరెన్సీ దృష్ట్యా ఇంకా లోటు ఉన్నది. ఇంగ్లాండ్ మరియు అమెరికాలో పెరుగుతున్న విధానంను చూసినచో ఈ పెరుగుదల కొనసాగినచో ఈ దేశాలే ముందుకు వస్తాయి. అదే విధముగా కెనడాలో కూడ పెరుగుదల చోటు చేసుకుంది. ఆస్ట్రేలియాలో కూడ పెరుగుదల చోటు చేసుకున్నది. భారత దేశంలో కూడ పెరుగుదల చోటు చేసుకున్నది. ఘానా జమాఅత్‌లలో కూడ ఈ పెరుగుదల చోటు చేసుకున్నది.

కార్యాచరణ ప్రకారం మరియు ఎక్కువ త్యాగాలు చేసిన జమాఅత్‌ల ప్రస్తావన విషయానికి వచ్చినచో హాలెండ్, ఫ్రాన్స్, స్వీడన్, జార్జియా, నార్వే, బెల్జియం, బర్మా,

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **అహాదీస్ బోధనలు** | **"ఒక మునల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన మునల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

మలేషియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, కేరూబాతి, ఖజకిస్తాన్, తాతారిస్తాన్, ఫలపేయిన్, మిడిల్ ఈస్ట్ జమాఅత్‌లు గలవు.

ఆఫ్రికన్ జమాఅత్‌ల విషయానికి వచ్చినచో వసూలు ప్రకారంగా ప్రముఖ జమాఅత్‌లు ఘానా, మారిషెస్, ఆఫ్రికా, నైజీరియా, బుకీనాఫాసూ, తంజానీయా, గాంబియా, లైబీరియా, యుంగాండా, సేరలేవన్, బెనిన్.

వ్యక్తిగత చెల్లింపుల దృష్ట్యా జమాఅత్ క్రమపద్ధతిని చూసినచో అమెరికా మొదటి స్థానంలో, ఇంగ్లాండ్ రెండవ స్థానంలో, ఆస్ట్రేలియా మూడవ స్థానంలో గలవు.

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పెరుగుదలలో పాల్గొన్న ఆఫ్రికన్ దేశాల క్రమ సంఖ్యను చూసినచో నైజీరియా, గనిబసావూ, కాంగో, బ్రజావిల్, గని కనాకరి, తంజానియా, కాంగో కనిషాసా, కేమ్రాన్, ఆయివరి కోస్ట్, నైజీరియా, సెనిగాల్ మరియు బుకీనా ఫాసూ.

ప్రథమ కార్యాలయపు ఖాతాలు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహంతో కొనసాగుచున్నాయి.

జర్మనీకి చెందిన మొదటి పది జమాఅత్‌లు: రోయిడ్ మార్క్, రోడ్ గావు, మహ్దీ ఆబాద్, నిడ్డా, కోలోన్, ప్లేర్షియం, నోయిస్, పిన్నే బెర్గ్, ఓసనాబరూక్, ప్రెండ్‌బర్గ్.

ప్రాంతీయ అమారత్‌ల దృష్ట్యా ఈ విధముగా గలవు. హంబర్గ్, ఫ్రాంక్‌ఫోర్ట్, గ్రాస్ గెరో, వేజ్‌బాదన్, డిస్టెన్ బాఖ్, రెడ్ స్టాడెంట్, మోర్ ఫ్లేడెన్, ఫోర్జ్ హాయిం, డామిష్టడ్. మిన్ హామ్‌లు.

పాకిస్తాన్‌లో చూసినచో వసూలి ప్రకారంగా లాహోర్ మొదటి స్థానంలో, రబ్వా రెండవ స్థానంలో, కరాచి మూడవ స్థానంలో ఉన్నాయి.

జిల్లాల పరంగా చూసినచో సియాల్కోట్ మొదటి స్థానంలో, ఇస్లామాబాద్, గుజ్రాన్‌వాలా, గుజ్‌రాత్, ఉమర్ కోట్, హైదరాబాద్, మీర్‌పూర్ ఖాస్, సర్‌గోదా, కోయిటా, లుద్రాc.

ఉమర్‌కోట్ మరియు మీర్‌పూర్ ఖాస్ ప్రాంతాలలో కొన్ని రోజుల క్రితం వర్షాల కారణంగా వరదలు వచ్చాయి. అయినా కూడ ఆయా ప్రాంతాలలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రజలు చాలా త్యాగాలు చేశాయి.

వసూలీ పరంగా చూసినచో త్యాగపూరిత పాకిస్తాన్ నగర జమాఅత్‌లు ఈ విధముగా గలవు. అమారత్ టౌన్ షిప్ లాహోర్, అమారత్ దారుల్ జికర్ లాహోర్, అమారత్ మాడల్ టౌన్ లాహోర్, అమారత్ మఘల్‌పూర లాహోర్, అమారత్ అల్లామా ఇక్బాల్ టౌన్ లాహోర్, అమారత్ బైతుల్ ఫజల్ ఫైసలాబాద్, అమారత్ అజీజాబాద్ కరాచి, అమారత్ దిల్లిగేట్ లాహోర్, అమారత్ కరీంనగర్ ఫైసలాబాద్, పదవ స్థానంలో, చివరి స్థానంలో అమారత్ సదర్ కరాచి గలదు.

ఇంగ్లాండ్‌కు చెందిన మొదటి 5 ప్రాంతాలు పేర్లు ఈ విధముగా గలవు. బైతుల్ ఫుతూహ్, ఇస్లామాబాద్, మస్జిద్ ఫజల్, మిడ్‌లాండ్, బైతుల్ ఎహ్‌సాన్.

పూర్తి స్థాయిలో వసూలీ పరంగా చూసినచో ఇంగ్లాండ్ దేశ మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఫర్నహం, సౌత్‌చేయిమ్, ఇస్లామాబాద్, వాస్టర్ పార్క్, వాల్‌సాల్, జిల్లింగం, మస్జిద్ ఫజల్, ఆల్డర్ షాట్ సౌత్, పిట్నీ.

వసూలీ పరంగా చిన్న జమాఅత్‌లు ఈ విధముగా గలవు. స్పేయిన్‌వేలి, కేథ్లి, నార్త్ వెలిజ్, నార్త్ హేమోపెటన్, సవాన్రీ,

వసూలీ పరంగా అమెరికాకు చెందిన జమాఅత్‌లు ఈ విధముగా ఉన్నాయి. మేరిలాండ్, లాస్‌ఏంజిల్, నార్త్ వర్జీనియా, డెటర్రైట్, సెలికోన్ వేలి, షికాగో, సిటేయిల్, ఓష్‌కోస్, సౌత్ వర్జీనియా, అట్లాంటా, జార్జియా, నార్త్ జర్సీ, యార్క్.

కెనాడాకు చెందిన లోకల్ అమారత్‌లను చూసినచో వాన్, పీస్ విలేజ్, కాలేగరి, వేంకోవర్, టోరాంటో,

త్యాగపరంగా ఇండియా జమాఅత్‌లను చూసినచో మొదటి స్థానంలో కోయంబత్తూర్ తమిళనాడు, ఖాదియాన్, హైదరాబాద్, కరోలాయి, పత్తాపేరం, కాలికట్, బెంగుళూరు, మేళపాళం, కలకత్తా, కేరంగ్.

త్యాగపరంగా 10 రాష్ట్రాలను చూసినచో కెరళ, తమిళనాడు, కర్ణాటకా, జమ్ముకశ్మీర్, తెలంగాణ, ఒడిస్సా, పంజాబ్, బెంగాల్, ఢిల్లి, మహారాష్ట్ర.

ఆస్ట్రేలియాకు చెందిన మొదటి 10 జమాఅత్‌లు కాసల్‌హిల్, మెల్‌బర్న్‌లాంగ్ వారిన్, పెన్‌రత్, పేర్త్, పెర్రామాట, ఎడ్‌లైడ్ వేస్ట్, ఏసిటి కేంబర్, జబన్ లోగన్ ఈస్ట్.

ఇవి స్థానాలు. ఆర్థిక త్యాగం చేసినవారందరి సిరిసంపదలలో, సంతానంలో అల్లాహ్ తాలా అమితమైన శుభములను కల్పించుగాకా!

యుకే జమాఅత్ ఒక నూతన వెబ్‌సైట్‌ను తయారు చేసింది. ఈ వెబ్‌సైట్‌లో యుకేకు చెందిన అహ్మదియ్య పూర్తి చరిత్ర గలదు. ఈ చారిత్రాత్మక పని చాలా సంవత్సరాల నుండే కొనసాగుతున్నది. కాని ఇప్పుడు రూపొందించిన వెబ్‌సైట్‌లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పశ్చిమ దేశాలలో ఇస్లాం ప్రచార కార్యక్రమాల ప్రయత్నాలను గూర్చిన అన్వేషిత వ్యాసాలను పొందుపర్చడం జరిగింది. యుకే చరిత్ర 1913 నుండి ప్రారంభమైనట్లుగా భావిస్తారు. అది కూడ చౌద్రి ఫతహ్ ముహమ్మద్ సియాల్ గారు ఇక్కడికి వచ్చిన తరువాత నుండి. కాని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలోనే యుకే మరియు యూరప్‌కు చెందిన అనేక దేశాలలో హుజూర్ (అ) గారి ముజద్దిద్ ప్రకటనతో పాటుగా సందేశం అందినది. ఆ కాలంలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనం కోసం ఒక లేఖను మరియు ఆంగ్ల ప్రకటనను 8000ల ప్రతులుగా ప్రచురింపజేసి భారతదేశం మరియు ఇంగ్లాండ్ దేశాలలోని ప్రముఖులకు, సంపన్నులకు, అనేక శాఖలకు చెందిన వారికి, మతాధిపతులకు మొ॥ వారందరికి ఆ కాలంలో ఎక్కడి వరకైతే సందేశాన్ని చేరవేయగలమో అక్కడి వరకు చేరవేసినారు. అందుకు సంబంధించిన ఒక ఉదాహరణ ఈ విధముగా గలదు. యుకే కు చెందిన ఒక రాజకీయ నాయకుడు, నాస్తికుడు అయినా చార్లేస్‌బ్రాడ్‌లాగ్ పేరున హుజూర్ (అ) 1885లో ఒక సందేశ లేఖను పంపించారు. ఆ ప్రస్తావనను ఇక్కడి ఒక పత్రిక కోర్క్ కాంస్టూట్యూషన్ 8 జూన్ 1885నాటి సంచికలో ప్రచురించింది. అదే విధముగా థ్యిసోఫిస్ట్ సొసైటికి చెందిన హెన్ని స్టీల్ ఆల్కాట్‌కు కూడ ఒక సందేశ పత్రాన్ని 1886లో పంపించారు. ఈ విషయాన్నే అతడు తన పత్రిక థియోసోఫిస్ట్ నాటి సెప్టెంబర్ 1886నాటి పత్రికలో ప్రచురించాడు.

ఈ వెబ్‌సైట్‌లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభప్రదమైన కాలంను గూర్చి ఒక శీర్షికను తయారు చేశారు. ఈ శీర్షికలో పశ్చాత్యా దేశాలలో సందేశాన్ని చేరవేసిన విధానాలను గూర్చి వివరించడం జరిగింది. అదే విధముగా పయనీర్ మిష్నరీల పేరున కూడ మరొక శీర్షికను తయారు చేశారు. అందులో ప్రప్రథమ ముబల్లిఘీల పేర్లు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుల పేర్లను, పరిచయాన్ని యు.కేలో వారు అందించిన సేవలను గూర్చి కూడ పొందుపరిచారు. ఈ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఫాద్రి పిగెట్‌ను గూర్చి చేసిన భవిష్యవాణిని గూర్చి పూర్తి వివరముగా అన్ని ఆధారాలతో ప్రచురించారు. అదే విధముగా చారిత్రాత్మకమైన వాస్తవాలనుకూడ వ్యాసాల రూపంలో పొందుపరిచారు. దీని ద్వారా వారు మరియు వారి పూర్వికులు ఈ దేశాలకు వలస రావడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటి అనే వాస్తవం నేటి యువకులకు తెలుస్తుంది. ఈ వెబ్‌సైట్ హిస్టిరి. అహ్మదియ్య. యుకే పేరుతో ప్రారంభించడం జరిగింది. ఈ రోజు నుండే ప్రారంభమవుతున్నది. నిజానికి ఈ వైబ్ అందుబాటులో ఉన్నది. కాని సాంప్రదాయక బద్ధమైన ప్రారంభం నేడు జరుగుతుంది. అల్లాహ్ తాలా ఈ వెబ్‌సైట్‌ను మన ప్రజలకోసం, మన వారి కోసం, ఇతరులకు ప్రయోజనకారిగా మార్చుగాకా!. ఆమీన్.

| | |
|---|---|
| **వర్తమాన ఖలీఫా వాక్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు."** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**
**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపదేశాలు జమాఅత్ సభ్యులను ఉద్దేశించి:-**

కొందరు వ్యక్తులు, కొందరు పదవి దారులకు వ్యతిరేకముగా, పదవి దారులు కాని వారికి వ్యతిరేకముగా వారు అలా చేస్తున్నారు, ఇలా చేస్తున్నారు, ఫలాన వ్యక్తి ఫలాన నేరము చేసినాడు, ఫలానా వ్యక్తి ఇస్లాం శాసనమునకు భిన్నముగా నడుచుకుంటున్నాడు, కావున తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలి. ఎందుకనగా వారు జమాఅత్‌ను అపనిందకు గురి చేయుచున్నారని ఫిర్యాదులు చేస్తుంటారు. కాని ఫిర్యాదు చేయువారిలో అధికులు తమ నామమును మాత్రం వ్రాయరు, లేదా బూటకపు పేరు వ్రాసి తప్పుడు చిరునామాలు వ్రాస్తుంటారు. ఇటువంటి వ్యక్తుల ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవు, చేపట్టరాదు కూడ. కొంత కాలం గడిచిన పిదప మరల ఫిర్యాదు చేస్తూ నేను ఫలానా వ్యక్తిని గూర్చి గతంలో వ్రాసాను, కాని నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఒకవేళ చర్యలు తీసుకొననిచో చాలా పెద్దఘోరం జరిగిపోవునని మరల వ్రాస్తుంటారు. పేర్లు వెల్లడించకుండా ఫిర్యాదులు చేసే అలవాటు పాకిస్తాన్, భారతదేశ ప్రజలలోనే అధికముగా గలదు. ఇతర దేశాల నుండి నామ మాత్రముగా వ్రాస్తుంటారు. కాని పాకిస్తాన్ దేశములో ఉన్న వారికి, ఇతరదేశాలలో ఉన్న పాకిస్తానీయులకే ఈ అలవాటు అధికముగా ఉన్నది. ఇదేమి క్రొత్త విషయం కాదు. అన్ని కాలాలలో ఇలాంటి ఫిర్యాదులు చేసే వ్యక్తులు ఉంటారు, అలాంటి వారిలోని కొందరు నేడు నాకు కూడ వ్రాస్తుంటారు. రెండవ ఖలీఫా గారి కాలంలో, మూడవ ఖలీఫా గారి కాలంలో, నాలుగవ ఖలీఫా గారి కాలంలో పేర్లు వెల్లడించకుండా ఇలాంటి ఫిర్యాదులు చేసేవారు ఉండేవారు.

ఇలాంటి ఫిర్యాదులు చేయువారిని ఉద్దేశించి రెండవ ఖలీఫాగారు ఒక సందర్భములో ఒక జుమా ప్రసంగమునే ఇచ్చిరి. ఆ ప్రసంగం ఎంతో విపులముగా, హితోపదేశముగా ఉన్నది, కావున ఇలాంటి వారి నోరు మూయించడం కోసం నేను ఆ ప్రసంగము నుండి కొంత భాగాన్ని మీముందు తెలుపెదను.

తమ పేర్లను వెల్లడించకుండా ఇలా ఫిర్యాదులు చేయువారు దాంబికులై ఉందురు లేదా అసత్యవంతులై ఉందురు. ఒకవేళ వారిలో ధైర్యము, నిజాయితియే ఉన్నచో వారు దేనిని లెక్క చేయకపోయేవారు. వారు జమాఅత్ కోసం తమ ప్రాణమును, ధనమును, సమయమును, గౌరవమును త్యాగము చేయుటకు అనుక్షణం సిద్ధముగా ఉంటామని వాగ్దానము చేస్తారు. కాని ఎప్పుడైతే జమాఅత్ పేరు ప్రతిష్టల విషయము ముందుకు వచ్చునో అప్పుడు వారు తమ పేరు ప్రతిష్టలకు తలవంపులు రాకుండా ఉండుటకు తమ పేర్లను దాస్తుంటారు. కావున ప్రారంభములోనే పిరికితనం చూపిన వ్యక్తుల ఇతర విషయాలు కూడ తప్పేనని స్పష్టమగును.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా నుడివెను. ఏదేని విషయమును గూర్చి మీకు సమాచారం అందినచో ముందుగా ఆ విషయమును పరిశీలించుము. సమాచారం అందించిన వారి మాటలనే ఆధారము చేసుకొని చర్యలు ప్రారంభించ రాదను విషయం ప్రతి వివేకికి తెలుసు. సమాచారం అందించిన వ్యక్తి వ్యక్తిత్వం ఎలాంటిదని ముందుగా వారి నుండే పరిశీలన ప్రారంభమగును. అతడు అన్ని రకాల చెడులనుండి దూరం ఉన్నాడా? లేదా? ఏదేని చెడు లక్షణానికి బానిసయై యున్నాడా? లేదా? అతని విశ్వాసం బలహీనంగా ఉన్నదా? పటిష్టముగా ఉన్నదా? ఒకవేళ అతడు బలహీన విశ్వాసాన్ని కల్గి యుండి ఇతరులపై ఆరోపణలు చేయుచున్నాడా? అని ముందుగా అతని గూర్చి తెలుసుకోవడం జరుగుతుంది.

సాధారణముగా పదవి దారులపైన లేక ఇతరులపైన భయంకరమైన ఆరోపణలు చేయువారు ఇతరుల ద్వారా తమ ప్రయోజనాలు దెబ్బతింటాయని భావించినప్పుడే ఇంత భయంకరమైన ఆరోపణలు చేస్తుంటారు. అందుకే పరిశీలన ప్రారంభించుటకు ముందే ఆరోపణలు చేయువారు విశ్వాసియా? లేక దాంబికుడా? అని ఆలోచించడం జరుగుతుంది. కావున ఫిర్యాదు చేయువారి గూర్చి ఏ విషయము తెలియనప్పుడు వారిని ఏ కోవకు చెందిన వారిగా గుర్తించాలో అర్థం కాదు. హాఁ ఒకవేళ జమాఅత్‌కు భారీ స్థాయిలో నష్టము వాటిల్లుతుందని ఫిర్యాదు చేయువారు వ్రాసినప్పుడు స్వయముగా పరిశీలన ప్రారంభించెదము. అదే విధముగా ఫిర్యాదు చేయువారిని గూర్చి తెలిసినప్పుడు కూడ వారు ఏ కోవకు చెందిన వారని ముందుగా పరిశీలించడం జరుగుతుంది. ఆ తరువాత అతడు తెలిపిన విషయము ఎంత వరకు సత్యమైనది?, ఎంతవరకు అసత్యమైనదని ఆలోచించెదము. ఈ విషయంను గూర్చి గల పవిత్ర ఖుర్‌ఆన్ బోధలను వివరిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఈ విధముగా తెల్పిరి: పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు. అనగా మీ వద్దకు ఒక అవిధేయుడు ఫిర్యాదు తీసుకొని వచ్చి ఇతరులను గూర్చి చెడుగా మాట్లాడినచో ముందుగా ఆ విషయమును పరిశీలించుము. ఆ తరువాత చర్యలు తీసుకొనుము. కాని ఫిర్యాదులు చేయువారు తమ పేరు వ్రాయకుండా స్వయముగా పాపిష్టులవడమే కాకుండా వారు వ్రాసిన విధముగానే వారి మాటను ఆమోదించి వారు ఫిర్యాదు చేసిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని పట్టుబడుతారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి: ఫాసిక్ అనే పదమునకు అర్థం కేవలం చెడ్డవాడనే కాదు. అరబి భాషలో చెడ్డవాడిని కూడ ఫాసిక్ అనే అంటారు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. కాని నిఘంటువు ప్రకారం స్వభావంలో తొందరపాటు ఉన్నవారిని, ప్రతి చిన్న విషయముపై జగడమాడు తత్వం గలవారిని కూడ ఫాసిఖ్ అనే అంటారు. ఫుస్ఖ్ అనగా అల్ప విధేయత కల్గి యుండడం, విధేయతను వీడి యుండడం. ఈ విధముగా చూసినచో ఫాసిఖ్ అనగా సహకరించని వ్యక్తి, జగడమాడు వ్యక్తి అని అర్థం. ప్రజల చిన్న చిన్న తప్పిదాలను బూతద్దములో చూపించే వారిని మరియు తాను కోరిన విధముగా వారిని శిక్షించాలని కోరుకొను వ్యక్తిని, ఎలాంటి క్షమాగుణంను ప్రదర్శించని వ్యక్తిని కూడ ఫాసిఖ్ అనే అంటారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఒక పాత అహ్మదీ మిత్రుని గూర్చి ఇలా తెల్పిరి: ఆ మిత్రుని వినమ్రతలో ఏ మాత్రం అనుమానం లేదు. కాని చిన్న చిన్న విషయాలకే పెద్ద పెద్ద శిక్షలు విధించాలని ఆశించేవాడు. చిన్న చిన్న తప్పిదాలపై కూడ అవిశ్వాస ఆదేశాన్ని జారి చేసేవాడు. ఏదైన తప్పిదము జరిగినచో అవిశ్వాస ముద్ర వేసేవారు. అందుకు ఒక ఉదాహరణను వారి (ర) ఇట్లు తెల్పిరి, ఒకవేళ అత్తయ్యాతూ పఠించే సమయంలో తమ కుడి కాలి వేలును నిలబెట్టనిచో, ఎందుకనగా అత్తయ్యాతూ పఠించే సమయంలో కుడి కాలి వేలును నిలబెట్టవలెను. ఈ విషయం కూడ వారి దృష్టిలో అవిశ్వాస స్థాయికి చేరినదై యుండును. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: నాకు మడమలో బాధ ఉన్నందున నేను కూడ అత్తయ్యాతూ పఠించే సమయంలో కుడి కాలి వేలును నిలబెట్టేవాడిని కాదు. గతంలో నిలబెట్టేవాడిని. ఒక వేళ ఆ హాఫిజ్ గారు జీవించి యుండి నన్ను కూడ చూసినచో నాపై కూడ వారు సాయంత్రము వరకు అవిశ్వాస ముద్రను వేసేవారు. ఇలాంటి వారు కూడ ఉంటారు. వారు ఎందుకు అలా ప్రవర్తిస్తారనగా అలా కాలిని నిలబెట్టడం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయము. అలా నిలబెట్టనిచో ఆ సాంప్రదాయమునకు విరుద్ధమగును. ఆ విధముగా చూసినచో వారికి ప్రవక్త గారి సాంప్రదాయముపై విశ్వాసం లేదని భావించెదరు. ఒకవేళ ప్రవక్త గారి సాంప్రదాయముపైనే విశ్వాసం లేనిచో , పవిత్ర ఖురాన్‌పై విశ్వాసం లేనట్లుగును, పవిత్ర ఖుర్‌ఆన్‌పై విశ్వాసం లేనిచో అల్లాహ్‌పై విశ్వాసం లేనట్లుగును. అల్లాహ్‌పై విశ్వాసం లేనప్పుడు అది అవిశ్వాసంగా లెక్కించబడునని అలాంటి వారు వాదించుదురు. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఎంత వినమ్రతను ప్రదర్శించే వారైనను వారి స్వభావంలో తొందరపాటు ఉన్నచో వారిని ఈ ఉదాహరణ క్రిందికే తీసుకవచ్చిరి. అలాంటప్పుడు పేర్లు వ్రాయకుండా, స్వయముగా విశ్వాసంలో కూడ బలహీన స్థాయిని కల్గి యుండి, ఇతరులపై ఆరోపణలు చేయుచున్నచో వారందరు ఈ అర్థములన్నింటి దృష్ట్యా వారు ఫాసిఖ్ అని అనబడుదురు.

పేర్లు వ్రాయకుండా, తమను పరిచయం చేసుకోకుండా ఫిర్యాదులు చేయువారందరు ఇలాంటి చర్యలు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు విరుద్ధమైనవని గుర్తుంచుకోవాలి. ఎందుకనగా ఫిర్యాదు చేసిన వ్యక్తిని గూర్చి ముందుగా పరిశీలన జరుపుము అని పవిత్ర ఖురాన్ ఆదేశిస్తున్నది. ఒకవేళ ఎలాంటి పరిశీలన చేయకుండానే ఫిర్యాదు చేయువారి ఆరోపణల ప్రకారం చర్యలు తీసుకోవడం ప్రారంభించనచో జమాఅత్ అభివృద్ధి వైపు ముందడుగు వేయుటకు బదులు క్షీణతవైపు పయణించును. చివరికి క్షీణించిపోవును. వర్తమాన ఖలీఫా , లేదా జమాఅత్ వ్యవస్థ ఎలాంటి పరిశీలన చేయకుండా ఇతరుల ఆకాంక్ష మేరకు చర్యలు తీసుకోవడం ప్రారంభించినచో జమాఅత్ అభివృద్ధి వైపు అడుగులు వేయలేదు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి నా అభీష్టము మేరకు ఫలాన వ్యక్తిని శిక్షించండి అని కోరుకోవడం జరుగుతుంది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: ఒకవేళ ఫిర్యాదు చేయు వ్యక్తి వినమ్రత గలవాడు, జాగరూకుడు, నిజాయితి పరుడని తెలిసిన కూడ వారు చేసిన ఫిర్యాదు వాస్తవికతను తెలుసుకొనుటకు పరిశీలన చేయడం జరుగుతుంది. ఒకవేళ ఫిర్యాదు చేయు వ్యక్తి నిజాయితి పరుడు, విధేయత గలవాడు,

సత్యవంతుడు అని మాకు పూర్తి నమ్మకం కల్గినా కూడా మేము ఆ ఆరోపణలను గూర్చి తప్పకుండా పరిశీలన చేయించవలసి ఉంటుంది. ఆ వ్యక్తిని కూడపరిశీలించబడును. ఎందుకనగా ఏ విషయములో ఎంత వాస్తవము ఉన్నదో కూడ తెలియాలి కదా!.

మరల వారు (ర) ఇట్లు తెల్పిరి: ఒకసారి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చేయించుచుండిరి. నమాజ్‌లో ఏదో పొరపాటు జరిగినది. వెనుక యున్న వారిలో హజ్రత్ అలి (ర) గారు కూడ ఉండిరి. వారు (ర) ఆ పొరపాటు సవరించినారు. ఈ చర్యను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడలేదు. సవరించమని నీకు ఎవరు చెప్పినారని వారిని మందలించిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఈ విషయమును వివరిస్తూ ఈ విధముగా తెల్పిరి, వారు (స) హజ్రత్ అలి (ర) ను మందలించడంలో గల ఉద్దేశం బహుశా నీవు చేయవలసిన పెద్ద పెద్ద పనులు ఎన్నో ఉన్నాయి, నీవు వాటివైపు శ్రద్ధను కేంద్రికరించుము. ఇలాంటి చిన్న చిన్న పనులను ఇతరులు చక్కబెట్టుకోనిమ్ము. లేదా ఈ పని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద పవిత్ర ఖుర్‌ఆన్ నేర్చుకునే ఖారీలు చేయవలసినది. కావున వారినే చేయనివ్వుము అని కూడ అర్థం వచ్చును. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) పేర్లు వ్రాయకుండా ఫిర్యాదు చేయు వ్యక్తులను గూర్చి తెల్పుచు ఇట్లనిరి: ఫిర్యాదు చేయు వ్యక్తి ఒకవేళ గొప్పవాడే అయినచో, అలాంటి వారికి నేను తెల్పునది ఏమనగా మీరు మీ బాధ్యతల వైపు శ్రద్ధ చూపుము. ఇలాంటి చిన్న చిన్న విషయాలను గూర్చి మీరు పట్టించుకోకుము. కావున ఫిర్యాదు చేయువారు తమ పేరును వెల్లడించనందున వారి స్థానము, వారి స్వభావము తెలియనందున వారికి నచ్చజెప్పలేము.

రెండవ విషయం ఏమిటనగా, అతడు పదవి దారులపై, శాఖల అధికారులపై, మహిళలపై ఎంతో పెద్ద పెద్ద ఆరోపణలను చేసెను. ఈ చర్య చాలా తప్పుడు చర్య. అంతేగాకా ఫలాన ఫలాన వ్యక్తిలో ఈ విధములైన లోపములు గలవని అతడు బహిర్గతము చేసెను. ఒకవైపు అతడు వారు పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను వ్యతిరేకముగా నడుచుకొను చున్నారని వారిపై ఫిర్యాదు చేస్తున్నాడు. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలకు వ్యతిరేకముగా నడుచుకోవడం చాలా పెద్ద పొరపాటగును. కావున ఇది చాలా పెద్ద పొరపాటుగా లెక్కించబడును. ఒకవేళ ఏ ముస్లిం వ్యక్తి అయిన పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను వ్యతిరేకముగా నడుచుకోనప్పుడు దానిని తప్పిదముగా ఎవరు భావించలేరు. కాని వారి బోధనలకు వ్యతిరేకముగా ఏ చిన్న పని చేసినను అది తప్పిదముగానే భావించబడును. మొత్తానికి ఫిర్యాదు చేయువారు ఒకవైపు ఫలానా ఫలానా వ్యక్తులు పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాలకు భిన్నముగా నడుచుకొనుచున్నారని ఫిర్యాదు చేస్తూనే, అతడు చేయు ఫిర్యాదుకు గల నిబంధనలను విరుద్ధముగా ఫిర్యాదు చేస్తూ అతడు కూడ తప్పిదమునకు పాల్పడుచున్నాడు. అనేకులు ఈ విధముగానే చేస్తుంటారు. నాకు కూడ ఫిర్యాదు చేయువారు ఆ నిబంధనలను ఉల్లఘించి ఫిర్యాదు చేస్తుంటారు. వాస్తవమేమిటనగా పవిత్ర ఖురాన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయమును అనుసరించడమే ప్రధానం. ఏదేని విషయమును గూర్చి చర్చించ దల్చినచో పూర్తి ఆధారాలను ప్రవేశపెట్టుమని, పరిశీలన చేయుమని పవిత్ర ఖుర్‌ఆన్ బోధించుచున్నది. కాని ఇక్కడ వారు తమ పేర్లనే వ్రాయనప్పుడు ఏ విధముగా పరిశీలన కొనసాగును. ఈ చర్య పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు విరుద్ధమైన చర్య అనబడును. కావున ఫిర్యాదు చేయువారే స్వయముగా పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలను ఉల్లఘించినట్లగును. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారము నడుచుకోవడమే అసలైన సత్కార్యమని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఎవరికైనను వారి ఆసక్తి వలన లేదా సమాజంలో గల వారి ఆసక్తి ప్రభావం వలన ఒక విషయం వారికి చెడుగా కనిపించవచ్చును. కాని ఆ విషయం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల ప్రకారం సరైనదే అయినచో దానిని సత్యముగానే స్వీకరించవలెను. అందులో ఎలాంటి పొరపాటు లేదు. కొందరు వారి స్వభావం మరియు ఆచార వ్యవహారాల దృష్ట్యా ప్రభావం చెంది కొన్ని విషయాలలో కఠినంగా వ్యవహరిస్తారు. అలాంటి వారు ధార్మిక ప్రయోజన నిమిత్తమేనని ఎన్ని విషయాలు తెల్పిన కూడ వాటిని పరిగణలోకి తీసుకోనబడవు. ఇందుకు వివరణగా నేను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి మరొక వ్యాక్యను మీముందు ప్రస్తావించెదను. గతంలో కూడ ఈ వాక్యను నేను మీ ముందు ప్రస్తావించాను. కాని ఆ వాక్య ఈ సందర్భానికి అనుకూలంగా ఉన్నందున మరల ఇచట ప్రస్తావిస్తున్నాను. ఒకరోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ అమ్మ జాన్ గారితో (వారి శ్రీమతితో ) మరోచోటుకి వెళ్ళుటకు రైల్వేస్టేషన్‌కు వెళ్ళిరి. ఆ రోజులలో పరదా ఆచారాన్ని చాలా కఠినంగా ఆచరించేవారు. ధనవంతులుగా, గౌరవనీయ కుంటుంబాలకు చెందిన వారి మహిళలు ఆ రోజులలో స్టేషన్‌కు పల్లకిలలో వచ్చే సాంప్రదాయం కలదు. పల్లకికి కుడి, ఎడమ రెండు వైపుల పరాదాలు ఉండేవి. రైలు కోచ్‌ల వరకు వారిని ఆ విధముగానే పల్లకిలలో తీసుకవెళ్ళగా వారు కోచ్‌లోకి వెళ్ళేవారు. మరల పరాదాను పాటించుతూ వారిని కిటికి వైపు కూర్చోబెట్టి ఇతరులు చూడకుండా ఉండుటకు పరదాలు వేసేవారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: ఈ పరదా విధానం చాలా కఠినముగా ఉండేది. ఈ విధానము ఇస్లామీయ పరదా ఆదేశమునకు పూర్తి భిన్నమైనది, కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లామీయ బోధనల అనుసారమే ప్రతి విషయమును అనుసరించేవారు. హజ్రత్ అమ్మజాన్ గారు బురఖా వేసుకోని కాలినడకకు వెళ్లే వారు. ఆ రోజు కూడ హజ్రత్ అమ్మజాన్ బురఖా వేసుకొని యుండరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వారి(ర)ని వెంటబెట్టుకొని స్టేషన్ ప్లాట్‌ఫారంపై పచార్లు చేయుచుండిరి. హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం(ర) గారు మరియు హజ్రత్ మౌల్వీ హకీం నూరొద్దిన్ (ర) గారు ఇరువురు కూడ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు తోడుగా స్టేషన్‌లో కూర్చుండిరి. మౌల్వీ అబ్దుల్ కరీం (ర) గారి స్వభావంలో తొందరపాటు ఎక్కువ ఉండేది. వారి దృష్టిలో పొరపాటు జరుగుచున్నది. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తెలుపుటకు వారు ధైర్యం చేయలేక పోవుచుండిరి. అందుకే హజ్రత్ హకీం నూరొద్దిన్ (ర) గారి వద్దకు వెళ్లి , మౌల్వీ సాబ్ ఇక్కడ ఏమి జరుగుతుంది. రేపటి పేపర్లలో మిర్జా గారు తమ శ్రీమతితో ప్లాట్ ఫాం పై పచార్లు చేయుచున్నారని సంచలనాత్మక కథనాలు ప్రచురితమగును. కావున మీరు వెళ్లి మసీహ్ మౌవూద్ (అ) గారికి నచ్చజెప్పగలరని వేడుకొనిరి. అందుకు మౌల్వీ నూరొద్దిన్ (ర) గారు నా దృష్టిలో ఇది పొరపాటు కాదు, ఒకవేళ నీకు ఏమైన అభ్యంతరం ఉన్నచో నీవే స్వయముగా వెళ్లి తెలుపుమని సలహా ఇచ్చిరి. మసీహ్ మౌవూద్ (అ) పచార్లు చేస్తూ దూరం వెళ్లిరి. మొత్తానికి మౌల్వీ అబ్దుల్ కరీం (ర) మసీహ్ మౌవూద్ (అ) వద్దకు చేరుకొనిరి. కాని తిరిగి వస్తున్నప్పుడు వారు (ర) తల దించుకొని వస్తుండిరి. సమాధానం ఏమి దొరికిందో తెలుసుకోవాలనే కుతుహలం నాలో కల్గినదని మౌల్వీ నూరొద్దిన్ (ర) గారు తెల్పిరి. అందుకే మౌల్వీ గారు సమీపంనకు చేరుకోగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏమని సమాధానం ఇచ్చినారని ప్రశ్నించితిని. అందుకు మౌల్వీ గారు, నేను హుజూర్ గారితో మీరు ఏం చేస్తున్నారు? ప్రజలు ఏ విధముగా మాట్లాడు కొందురు? అని విన్నవించుకోగానే, హుజూర్ గారు మా గూర్చి ప్రజలు ఏమను కొందురు. మిర్జా గారు తమ శ్రీమతితో పచార్లు చేస్తున్నారనే అనుకొందురు కదా!. అంతకు మించి మరేమి అనుకొందురని సమాధానం ఇచ్చిరి. అందుకు మౌల్వీ గారు సిగ్గుతో తల దించుకొని వెనుతిరిగి వచ్చిరి. హజ్రత్ అమ్మజాన్ పరదా పాటించిరి, ఆ తరువాతనే భార్య, భర్తలిరువురు పచార్లు చేయుచుండిరి. కావున ఈ

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

విషయంలో ఎలాంటి తప్పిదము లేదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తమ శ్రీమతితో పచార్లు చేసేవారు. ఒక సందర్భములో ప్రజల ముందు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ ఆయిషా (ర) ఇరువురు పరుగుపందెంలో పాల్గొనిరి. మొదట హజ్రత్ ఆయిషా (ర) విజయం సాధించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వెనుకబడిపోయిరి. మరోసారి పందెంలో పాల్గొనప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విజయం సాధించిరి. హజ్రత్ ఆయిషా (ర) ఓడిపోయిరి. అప్పుడు హుజూర్ (స) హజ్రత్ ఆయిషా (ర) తో, ఆయిషా తిలక్ బ తిలక్ అని తెల్పిరి, అనగా ఓటమికి బదులుగా ఓటమి. మొత్తానికి హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శ్రీమతులతో బయటకు వెళ్ళడంను తప్పుగా భావించేవారు కాదు. ఇస్లాం అనుమతించిన విషయాలలో తప్పిదాలు ఉండవు. కావున ఒక వ్యక్తి ఒకరిని నిందించుచున్నచో దాని అర్థం అతని దృష్టిలో ఆ వ్యక్తి ఇస్లాం బోధనలకు అనుగుణంగా ఆచరించడం లేదు.

కాని హజ్రత్ ముస్లే మౌవూద్ (ర) ఫిర్యాదు చేయువారిని గూర్చి మరల ఇట్లు తెల్పిరి, వారు తమ ఉత్తరములలో ఫలానా వ్యక్తి అథమ స్థాయికి చెందిన వాడు, ఫలానా వ్యక్తి నీచుడు, అయిన కూడ మీరు అతనికి ఫలానా పదవిని అప్పగించారు అని వారి వ్యక్తి గత, కుటుంబ అంశాలపై దాడులు చేస్తారు. మరి కొన్ని నిందలు ఎలా ఉండుననగా వాటికి ఆధారముగా స్పష్టమైన సాక్ష్యాలను చూపాలని పవిత్ర ఖుర్ఆన్ ఆదేశిస్తున్నది. సాక్ష్యాలు కూడ 4 గురి సాక్ష్యాలు ప్రవేవపెట్టాలి. అప్పుడే చేయు ఆరోపణ నిజమైనదని, లేనిచో అది కేవలం ఆరోపణయేనని అందులో వాస్తవం లేదని భావించబడును. కొందరు అక్రమ సంబంధాలను గూర్చి ఫిర్యాదు చేస్తారు. ఇస్లాం ఆదేశానుసారం ఇలాంటి వ్యవహారాన్ని పరిశీలించుటకు 4గురు వ్యక్తుల సాక్ష్యములు ప్రవేశపెట్టాలి. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే పవిత్ర ఖురాన్ బోధనలకు విరుద్ధముగా నడుచుకునే వారికే ధార్మిక పౌరుషం పుట్టుకొచ్చినది. పవిత్ర ఖుర్ఆన్ నివారించిన నిందలను వారు ఇతరులపై మోపుచుంటారు. కేవలం నివారించలేదు. ఇలా నిందలు మోపువారు సాక్ష్యాలు చూపనిచో వారినే శిక్షించుమని ఆదేశించిన విషయాలపై వీరు ఫిర్యాదులు చేస్తుంటారు. ఇతరులపై తప్పుడు నిందలు వేయువారికి 80 కొరడా దెబ్బలను పవిత్ర ఖుర్ఆన్ నిర్దేశించినది. మొత్తానికి ధర్మశాసనము ఈ విషయములో కఠినమైన ఆదేశమును వెలువడించినను, వీరు ఆదేశములను ఉల్లంఘిచడమే గాకా ఫలానా వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను ఉల్లంఘిస్తున్నాడని ఫిర్యాదులు చేస్తుంటారు. వాస్తవానికి వారే స్వయముగా పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను ఉల్లంఘిస్తారు.

మరల వారు (ర) ఇట్లు తెల్పిరి: కావున ఫిర్యాదు చేయువారి స్థితి ఎలా ఉన్నదో గమనించుము. ముందుగా అతడు తన పేరును గోప్యముగా ఉంచుకొనును. ఆ తరువాత అందుకు కావలసిన ఆధారములను ప్రవేశపెట్టడు. ధర్మ శాసన నిబంధనల నుండి నేను స్వతంత్రుడిని కాను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వతంత్రులు కారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా ధర్మశాసనమును అనుసరించేవారు. కావున ఒక వ్యక్తి ధర్మశాసనము హెచ్చరించిన అంశాలనే ఆరోపించసాగెను. అందుకు ధర్మశాసనము నిర్దేశించిన విధముగానే సాక్ష్యాలు ప్రవేశ పెట్టబడును. కాని ఒకరు ఫలానా వ్యక్తి ఫలానా ఖురాన్ ఆదేశామును ఉల్లంఘించెను, కావున అతనిని మీరు శిక్షించండి కాని నన్ను మాత్రం ఏమి అనకూడదని వ్రాస్తుంటారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: బాల్యములో విన్న ఒక కథ నాకు గుర్తుకు వచ్చినది. నా బాల్యములో నేను ఆ విషయం ద్వారా ఎంతో ఆనందాన్ని పొందాను. నేడు కూడ ఒకవేళ ఆ కథ గుర్తుకు వచ్చినచో నాకు నేడు కూడ చాలా నవ్వు వస్తుంది. 5లేదా 6 వ తరగతిలో ఉండేవాడిని. మా ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానం నిర్దేశిత సమయంలో చెప్పినచో ఆ విద్యార్థి ఒక్కొక్క స్థాయి ముందుకు వెళ్ళుననే ఒక నిబంధనను ఏర్పాటు చేసినాడు. మేమందరం నిలుచున్నాము. ఉపాధ్యాయుడు ప్రశ్నించగా ఒక మాతోటి విద్యార్థులలో ఒకరు సమాధానం ఇచ్చెను. మరో విద్యార్థి మాస్టర్ గారు అతను ఇచ్చిన సమాధానం సరైనది కాదు అని తెలుపెను. అందుకు మాస్టరు గారు ముందు సమాధానం ఇచ్చిన విద్యార్థిని నీవు వెనుకకు వెళ్ళుమని రెండవ విద్యార్థిని ముందుకు రమ్మనిఆదేశించెను. అందుకు ముందు సమాధానం ఇచ్చిన విద్యార్థి వెనుకకు వెళ్ళి మాస్టర్ గారు, అతడు నా తప్పును చూపుతూ, నేను తప్పుగా చెప్పిన పదాన్ని తప్పుగా ఉచ్చరించాడని తెలుపెను. అందుకు మాస్టర్ గారు మరల ఆ విద్యార్థిని యధావిధిగా ముందు వరసలో కూర్చోబెట్టెను. ఈ కథను వినిపించి వారు (ర) ఇట్లు తెల్పిరి: ఫిర్యాదులు చేయువారిది కూడ ఈ పరిస్థితియే. వారు ఇతరుల లోపాలు, తప్పిదాలను వ్రాస్తుంటారు. కాని వ్రాసే విదానము సరైనది కాదు. ఆ విధముగా వారు ఇతరులను శిక్షింపజేయుటకు ప్రయత్నిస్తూ, ప్రయత్నిస్తూ స్వయముగా శిక్షించబడుదురు. ఆ తరువాత దోషి శిక్షించరు కాని, దోషిని పట్టించిన వారినే శిక్షిస్తున్నారని గగ్గోలు పెడుతుంటారు. వాస్తవానికి ఈ విషయంలో శిక్షించేవారు ఏమిచేయగలరు. వారు కూడ ధర్మశాసనానికి కట్టుబడియే ఉంటారు. ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్ శాసన రాజ్యాన్ని స్థాపించదలచినచో ముందుగా మీరు అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరించండి. ఇతరుల పైనే దేవుని అధికారము కొనసాగాలి. మాపై కొనసాగకూడదని ఆలోచించినచో ఈ ఆలోచన సరైనది కాదు. కావున నేను ఫిర్యాదులు చేయువారికి తెలుపునది ఏమనగా “ అయ్యాజ్ ఖదరే ఖుద్ బశనాసి” అనగా అయాజ్ ముందు నీవు నీ విలువను, స్థాయిని గుర్తుంచుకో, పేర్లు దాచుకునే వారు తమ పేర్లను గోప్యముగా ఉంచుకొని ఇతరులపై ఫిర్యాదులు చేస్తుంటారు. అలాంటి వారి స్థాయి ఎక్కడున్నదో ఆలోచించుకోవాలి. అందుకే అలాంటి వారి ఆధారాలు కూడ వారు ఏ వంశమునకు చెందినవారైనను వారి ఆధారాలకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. వాస్తవానికి ఫిర్యాదులు చేయువారే స్థాయి రహితులు. మనము అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలి. అల్లాహ్ తాలాయే మా పోషకుడు, ప్రతి ఒక్కరి పోషకుడు, అతడే అహారమును నొసంగును. అతడే పోషించును. మనము ప్రతి ఒక్కటి అల్లాహ్ తాలా నుండే పొందుచున్నప్పుడు మనము ఆరోపించువారి ఆరోపణలను కాకుండా కేవలం అల్లాహ్ తాలా ఆదేశాలపైనే నడుచుకోవాలి. నేను ముందు తెల్పినట్లుగానే ఇతరులను శాసనము ప్రకారము శిక్షించాలని ఈ ఫిర్యాదులు చేయువారు కోరుకుంటారు కాని, తమను తాము శాసన ఆదేశాల నుండి స్వతంత్రులుగా, నిర్దోషులుగా భావించుకొంటారు. తమకు తామే న్యాయ మూర్తులవుతారు. కాని వారి వాస్తవము బయటపడగానే ఇటువంటి వారికి కూడ శాసనము ప్రకారమే శిక్ష విధించబడును.

కొన్ని విషయాలలో సాక్షుల అవసరముండును. సాక్షులను ప్రవేశ పెట్టినిచో ఆ విషయమునక ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. శాసనము మరియు పవిత్ర ఖుర్ఆన్ ప్రకారమే తీర్మానము చేయబడును. అతడు అసత్య ప్రమాణము చేసి తనను తాను తప్పించుకొన్నాడని కొందరందురు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒకసారి ఇటువంటి సమస్య వచ్చినప్పుడు ఇద్దరు జగడమాడు వారు వచ్చిరి. అప్పుడు వారు (స) ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఆదేశము మేరకు నేను తీర్మాణము చేయుదును, కాని ఎవరైన అసత్య ప్రమాణములు చేసినచో వారి వ్యవహారము అల్లాహ్ చేతిలో ఉండును. అతడు వారిని శిక్షించును.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 33, పుట 265–271)

కావున ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తూ, తాను నిర్దేశించిన నిబంధనల మేరకే శిక్షించాలని కోరినచో అలా ఎన్నడు జరుగదు. ఫిర్యాదు చేసినప్పుడు అందుకు తీర్మాణం దేవుని నిర్దేశిత ప్రామాణికము ప్రకారమే చేయబడును. ఎక్కడైతే ఇరువురి సాక్ష్యాలను ప్రవేశపెట్టవలసి యుండునో అక్కడ ఇరువురి సాక్ష్యాలను ప్రవేశ పెట్టవలెను. ఎక్కడైతే నలుగురి సాక్ష్యాలను ప్రవేశ పెట్టవలెనో అక్కడ నలుగురి సాక్ష్యాలు ప్రవేశపెట్టవలెను. దానిని అనుసరించే పరిశీలన ముందుకు సాగును. ఆ తరువాత శిక్ష విధించబడును. అల్లాహ్ తాలా ఆదేశానుసారమే మనము మన సమస్యలలో తీర్మాణం చేయించుకొను వారుగా మారవలెను. తమ పేరు ప్రతిష్టను, ప్రాధాన్యతలను పునాదిగా చేసుకొని తమకు అనుకూలంగా తీర్పు చేయించుకొనుటకు జమాఅత్ వ్యవస్థపై మరియు వర్తమాన ఖలీఫా గారిపై ఎలాంటి ఒత్తిడిని తీసుకరాకూడదు. అల్లాహ్ తాలా ఫిర్యాదులు చేయువారికి వివేకమును ప్రసాదించు గాకా!. వాస్తవానికి జమాఅత్ వ్యవస్థకు నష్టము వాటిల్లుచున్నదని భావించినచో ధైర్యముతో ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలి. ఆ తరువాత ఎదరుయ్యే ప్రతి సమస్యను ఎదురించాలి. అన్ని విధాలా న్యాయబద్ధముగా అల్లాహ్ తాలా ఆదేశములను పాటించుచూ సున్నత్ ప్రకారము నిర్ణయము తీసుకొనుటకు మరియు వర్తమాన ఖలీఫా ద్వారా తీర్మాణము చేయుటకు నియమించబడిన వారందరిని అనుగ్రహించు గాకా!. (ఆమీన్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్య నిదర్శనాల సంఘటణలు:-

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ సత్య నిదర్శనము కోసం అల్లాహ్ తాలా యొక్క అనేక సంకేతములను వారి (అ) హక్కులో పూర్తి గావించబడినవి చూపిరి. ఆ తరువాత తమ హక్కులో పూర్తి గావించబడిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణులను కూడ చూపిరి. కాని ఈ ధార్మిక గుత్తాధిపతులు స్వీకరించకపోవడమే గాకా, సమాజంను కూడ మార్గ భ్రష్టులను చేసిరి.. నేటికి కూడ ఈ మార్గమునే వారు అవలంభించుచున్నారు. ఈ సంకేతములను ప్రస్తావిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ సత్యమును నిరూపించుటకు అనేక సందర్భాలలో అనేక నిదర్శనాలను చూపినారు. వారు (అ) చూపిన నిదర్శనాలను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ కాలపు నిదర్శనములుగా పేర్కొన్నట్లు ఆధారాలు కూడ చూపిరి. వాటిలో కొన్ని నిదర్శనాలను గూర్చి వారు(అ) విపులికరించిరి. వాటిలో ఒకటి ఉదా॥ చంద్ర, సూర్య గ్రహణ సంకేతము. ఈ సంకేతము పూర్తి కానంత వరకు మౌల్వీలు రోధించుచు ఈ హదీసును చదివేవారు. కాని ఈ సంకేతము ఒక్క సారి కాక రెండు సార్లు ఒక సారి ఈ భారత దేశములో, రెండవ సారి అమెరికాలో పూర్తి అయినపుడు ఈ సంకేతమును కోరిన వారే నిరాకరించిరి. ఈ సంకేతమును నిరాకరించలేదు ఎందుకనగా ఈ సంకేతము బహిర్గతమైనది. కాని వారు తమ మొండి వైకరిని మాత్రం వీడలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన మిత్రుడు ఒకరు చెప్పిన విషయాన్ని తెల్పుచూ ఇట్లనిరి. ఈ సంకేతము పూర్తి అయినప్పుడు గులాం ముర్తజా పేరు గల ఒక మౌల్వీ చంద్ర సూర్య గ్రహణ సందర్భమున తన తొడలపై చేతులు కొట్టుచు ఎంతో బాధ, దు:ఖము బహిర్గతము చేయుచు ఇప్పడు ప్రపంచము మర్గ భ్రష్టమైనదని కలత చెందెను. హజ్రత్ మసీహ్ మౌవుద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తాలాను మించి అతడు ప్రపంచము పట్ల ఎక్కువ శ్రేయోభిలాషియా? గమనించుము. ఇదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవుద్ అలైహిస్సలాం సహాయములో మహమ్మారి సంకేతము కూడ యుండెను. కాలువలు తీయబడు సంకేతము కూడ యుండెను. పవిత్ర ఖుర్ఆన్ లో గల ఈ భవిష్యవాణులు అనగా నూతన జనావాసముల సంకేతము కూడ యుండెను. పర్వతములను పగులగొట్టు సంకేతము కూడ యుండెను. పుస్తకములు, వార్తల ప్రచురణ సంకేతములు కూడ యుండేను. క్రొత్త క్రొత్త వాహనముల సంకేతములు యున్నవి. వారు (అ) ప్రస్తావించిన అనేక సంకేతములు గలవు. వాటిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. ఆ( హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్సలాం కూడ తెలిపిరి.

(సేకరణ: మల్ఫూజాత్ సంపుటి9, పుట 157-158)

హజ్రత్ ముస్లిహ్ మౌవుద్ (ర.అ) ఇట్లనిరి. ప్రజలు అల్లాహ్ తాలా సంకేతములు, సహాయములను చూచే బదులు హజ్రత్ మసీహ్ మౌవుద్ అలైహిస్సలాతు వస్సలాం పై చిన్నచిన్న హాస్యస్పద విమర్శలు చేస్తారు. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక నిదర్శనాలను చూపిరి. కాని కొందరు వారిని కలువాడానికి వచ్చి, వారి తలపాగ వంకర యున్నది, వీరేలా వాగ్దత్తా మసీహ్ కాగలరని అనేవారు. వారు మహిమ తరువాత మహిమ చూపించిరి. అయినను వీరు ఖాఫ్ సరిగా చదవలేరు వీరెలా వాగ్దత్త మసీహ్ కాగలరని కొందరు అనేవారు. సంకేతము తరువాత సంకేతము చూపినను, వీరు భార్య కొరకు ఆభరణమును చేయించినారు, వీరు బాదామ్ రోఘన్ వాడుతారు. వీరినెలా మేము నమ్మగలము అనేవారు. అందుకే ఇలాంటి వారిని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) దేవుని సంకేతములను చూడకుండా తమ కన్నులు మూసుకొన్న వారని తెలుపేవారు. అనేక మంది హజ్రత్ మసీహ్ మౌవుద్ అలైహివస్సలాం వద్దకు వచ్చి సంకేతములను చూపమని అడిగేవారు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గత సంకేతములతో మీరే లబ్ధి పొందినారు, గత వేలాది సంకేతముల నుండి మీరు ఎలాంటి లబ్ధి పొందనప్పడు మరో దానితో ఎలా లబ్ధి పొందగలరని వారిని ప్రశ్నించేవారు. ఇలాంటి వారు ఎల్లప్పడు దురదృష్ట వంతులుగానే ఉంటారు. వారి జాతకంలో దురదృష్ట వంతులనే వ్రాసి యున్నది.

(ఖుత్బాతే మహామూద్ సంపుటి 11, పుట 224-225)

అది ప్రతి రోజు పూర్తి అగుచున్న ఒక మహా గొప్ప సంకేతమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పుచూ ఇట్లనిరి. అల్లాహ్ తాలా నాకొక దుఆ సువార్తవాణి ద్వారా నేర్పించెను. ఆ దుఆ బరాహీనే అహ్మదియ్యాలో గలదు. "**రబ్బి లా తజ్ర్ని ఫర్దన్ వ అంత ఖైరుల్ వారిసీన్**" అనగా నన్ను ఒంటరిగా వదలకుము. ఒక సముహమును సిద్ధము చేయుము. ఈ అనువాదమును స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే చేసినారు. మరో చోట ఇట్లనిరి. " **యాతీక మిన్ కుల్లి ఫజ్జిన్ అమీక్** " అనగా అతిథులకు అనివార్యముగా అవసరమున్న వస్తు సామాగ్రిని నలు వైపుల నుండి అల్లాహ్ తాలా స్వయముగా సమకూర్చును. మరొక చోట ఇట్లు గలదు, " **యాతీన మిన్ కుల్లి ఫజ్జిన్ అమీక్**" అనగా వారు అన్ని మార్గముల నుండి నీ వద్దకు వచ్చెదరు.

అన్ని మార్గాల నుండి, నలు దిక్కుల నుండి అతిథులు నీ వద్దకు వచ్చెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరల ఇట్లు తెల్పిరి: 26 సంవత్సరాల క్రితం ఈ భవిష్యవాణిని ప్రకటించాను. అది నేటికి ఎంతో వైభవముగా పూర్తి అగుచూనే ఉన్నది. ఇది జమాఅతే అహ్మదియ్య అభివృద్ధిని గూర్చి చేసినటు వంటి భవిష్యవాణి. వారి జమాఅత్ ప్రతి రోజు పెరుగుట, ధన త్యాగములో ప్రజలు ముందడుగు వేయుటను వారి సత్యమునకు ఒక అద్భుతమైనా నిదర్శనముగా మనము చూస్తున్నాము. ఇదొక సంకేతము. కాని చూచే కనులు యున్నవారికే కనిపించును, అంధులకు కనిపించదు.

అహ్మదియ్యత్ విజయము, జమాత్ అభివృద్ధి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం పలు దైవవాణీలను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర.అ) ప్రస్తావించినారు. వాటిలోని కొన్నింటిని నేను ఇప్పడు ప్రవేశపెట్టుచున్నాను. వీటిని వారే (ర) ఆధారాలుగా గుర్తించిరి. వారిట్లనిరి. గత ప్రవక్తల సమాజం త్యాగములు చేసినట్లే అహ్మదీయ జమాత్ కూడ త్యాగములు చేయవలసివచ్చునని అల్లాహ్ తాలా పదే పదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాంనకు తెలిపెను. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం సత్యస్వప్నములో ఇట్లు చూసిరి. నేను నిజాముద్దీన్ గృహములో ప్రవేశించినాను. నిజాముద్దీన్ అనగా ధర్మ వ్యవస్థ. ఈ సత్య స్వప్న అర్థమేమనగా అహ్మదియ్య జమాఅత్ ఒక రోజు పటిష్ట ధార్మిక వ్యవస్థగా మారును. ప్రపంచ వ్యవస్థలన్నింటిపై ఆధిపత్యం చెలాయించును. ఇన్షా అల్లాహ్. కాని ఈ ఆధిపత్యం ఎలా సాధ్యమగునో దానిని కూడ ఆ సత్య స్వప్నములో నే అల్లాహ్ తాలా తెల్పినట్లు వారు (అ) తెల్పిరి. ఆ మార్గమును గూర్చి తెల్పుచూ వారు (అ) ఇట్లనిరి. ఆ గృహములోకి మనలో కొందరు హుస్సేన్ విధానమును అనుసరిస్తూ, మరి కొందరు హసన్ విధానమును అనుసరిస్తూ ప్రవేశిస్తున్నారు. హజ్రత్ హసన్ (ర) సంధి మార్గమును ఎంచుకొని విజయము సాధించినట్లు, హజ్రత్ హుస్సేన్ (ర) ప్రాణాలను అర్పించి విజయము సాధించినది అందరికి తెలిసినదే కదా!.

నిజామొద్దీన్ స్థాయికి జమాఅత్ చేరును కాని, కొంచెం సంధి, అనురాగము, ఆప్యాయత, మరి కొంచెం ప్రాణాలర్పించి, త్యాగముల ద్వారా అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వస్సలాంనకు తెలుపబడెను. సంధి, అనురాగము, ఆప్యాయలతో గాకుండా మన జమాఅత్ అభివృద్ధి చెందునని మనలోని ఎవరైనా భావించనిచో వారు పొరపాటు చేస్తున్నట్లే. త్యాగములు, ప్రాణాలర్పించనిదే ఈ జమాఅత్ అభివృద్ధి చెందునని ఎవరైనా భావించినా అది కూడ పొరపాటగును. ఒకసారి సంధి,శాంతి వైపు పోవలసి యుండును, మరొకసారి హుస్సేన్ పద్ధతిని అవలంబించవలసి యుండును. దీని అర్థమేమనగా మనము శత్రువు ముందట మరణించవలసి వచ్చినను అతని మాట వినకూడదు. ఈ రెండు విధానాలు మన కోసం కేటాయించ బడినవి. అంతేగాని కేవలం మసీహ్ మార్గమును గాని, మహ్దీ మార్గమును అనుసరించినచో మనము విజయము సాధించలేము, ఆ రెండు మార్గాలలో మధ్య మార్గమును మనము అవలంభించ వలసి యుండును. ఒక విజయము సంధి, సామరస్యాలతో, మరొక విజయము ప్రాణ, ధన త్యాగాలతో లభించును. అప్పడే జమాఅత్ నిజామొద్దిన్ గృహములో ప్రవేశించును. అప్పడే పూర్తి విజయము సాధించినట్లగును. ( తఫ్సిరే కబీర్ సంపుటి7, పుట 583) ఈ రెండు విధానాలకు ఉదాహరణను నేడు జమాత్ సభ్యులు చూపుచున్నారు. సంధి, సామరస్యపు సందేశాలను మరియు ధర్మం కోసం త్యాగాలను జమాఅత్ సభ్యులే ఇస్తున్నారు.

మరొక చోట వారు (ర) ఇట్లు తెల్పిరి: హజ్రత్ మసీహ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సువార్త వాణి అందడమే గాకుండా స్వప్నంలో కూడ చూపించడం జరిగినది. ఈ విషయము కూడ పై సువార్త వాణికి చెందినదే. మస్జిద్ ముబారక్ కు సమీపంలో ఉన్న గృహము( మిర్జా నిజామొద్దిన్ గృహము)లోకి కొందరు హుస్సేని విధానములో, మరి కొందరు హసన్ విధానములో ప్రవేశిస్తున్నట్లూ చూపడం జరిగినది. ఈ స్వప్నం గూర్చి తెలియగానే ఈ సువార్త వాణి అర్థం ఏమిటి? అని అనేకులు ఆశ్చర్యమునకు గురి అయినారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: ఈ సువార్త వాణి యొక్క అర్థం ఏమిటో నాకు కూడ తెలియడం లేదు. కాని సమయానుకూలంగా దీని అర్థం దానికదే

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 08-15 DEC 2022 Issue No. 49-50.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

బహిర్గతమవుతుందని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలుపు చుండగా నేను స్వయముగా విన్నాను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) వారిట్లు తెల్పిరి: ప్రపంచములో అందరికన్న అధికమైన వ్యతిరేకతను ధనికులు ప్రదర్శించుదురు. పంజాబ్‌లో ప్రఖ్యాతి గాంచిన జాతీయ వాక్యము " షరాకత్ దాదాన సర్ దుక్‌దేవి ఖానా" గలదు. అనగా అందరి కన్న వ్యతిరేకత ధనికులు, ఉన్నత వంశస్థులు ప్రదర్శించెదరు. ఎందుకనగా వారిలో నుండే ఒక వ్యక్తి నిలబడి ప్రపంచములో గౌరవం, కీర్తి ప్రతిష్టలను పొందడం ను వారు తట్టుకోలేరు. అలా గౌరవం పొందేవారికి వ్యతిరేకముగా భూమండలంలోని అణువణువుతో పోరాడుటకు వారు సిద్ధముగా ఉందురు. అలాంటి వారికి ప్రపంచస్థాయి గౌరవం లభిస్తుండగా వారు ఎలా సహించగలరు?. అందుకే అలాంటి వారిని పూర్తిగా నామ రూపాలు లేకుండా చేయుటకు తమ శక్తి సామర్థ్యములను అన్నింటిని ఖర్చు చేయుదురు. అయినా కూడ వారు సఫలీకృతులు కాకుండా నిస్సహాయులైనచో వారు చివరికి వారి హృదయ వేదనను బహిర్గతం చేయుదురు. మరల వారు ఇట్లు తెల్పిరి: హజ్రత్ హకీం నూరొద్దీన్ (ర) ప్రథమ ఖలీఫా గారు ఒకసారి ఒక సంఘటనను గూర్చి తెల్పిరి: షాపూర్ భూస్వాములలో ఒక భూస్వామికి ఖాన్ బహదూర్ అనే బిరుదు దక్కినది. ఆ వంశమునకు చెందిన ఒక పేద మహిళ తన కుమారునికి ఖాన్ బహదూర్ అని నామకరణం చేసినది. నీవు ఆ పేరును ఎందుకు పెట్టావని ఆ పేద మహిళను కొందరు ప్రశ్నించగా, నా కుమారుడు పెద్ద వాడైన తరువాత ఏమి అవునో నాకు తెలియదు, కావున ఈ పేరు పెట్టినచో అతనిలా గౌరవంగా పిలిచినట్లుగా కాకుండా చివరికి నా కుమారుడిని ఆ గౌరవ ప్రదమైన నామముతో పిలుచుకొందురు, అది విని నాకు ఆనందము కల్గునని ఆ మహిళ సమాధానం ఇచ్చినది. కావున కొందరు ఏమి చేయలేక చివరికి అలా పేర్లను పెట్టుకొని వారి హృదయ వేదనను తీర్చుకొందురు.మరల వారు(ర) ఇట్లు తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానము చేసిన సమయంలో వారి వంశంలో కూడ ఒకరు ఇమాంగా వాగ్దానం చేసినారు. సన్నిహితుల చేష్టలు ఇవి. వారి (అ) బంధువులు నీవు వాగ్దానము చేసినావు. ప్రజల శ్రద్ధంతయు నీవైపే యున్నది. కావున వారి శ్రద్ధను నా వైపునకు మరల్చుకొనుటకు నేను కూడ వాగ్దానము చేసానని వారి (అ) తో తెల్పిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఒక ఫార్సీ ఉదాహరణను తెల్పుచు ఇట్లనిరి: "ఫి కర్ హర్ కస్ బఖదర్ హిమ్మత్ ఓస్త్" అనగా ప్రతి ఒక్కరి ఆలోచన, అవగాహన వారి వారి ధైర్యాన్ని బట్టి ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేను కేవలం చిన్న చిన్న జాతుల వారి కోసమే కాకుండా ప్రపంచమంతటికి న్యాయనిర్ణేతగా అవతరించబడినాను అని, పెద్ద పెద్ద చక్రవర్తులు కూడ నన్ను తప్పకుండా అనుసరించాలని ప్రకటన చేసిరి. కాని వారికి పోటిగా ప్రకటన చేయువారు మాత్రం కేవలం పేరు పెట్టుకున్నట్లుగానే వారి (అ) వంశంనకు చెందిన వాడే అయినను కేవలం చిల్లర జాతుల వారి కోసమేనని ప్రకటన చేసుకొనెను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వాగ్దానము చేసిన తరువాత ఇంగ్లాండ్‌కు చెందిన చక్రవర్తులు కూడ నన్ను స్వీకరించవలెను అని వారికి లేఖ కూడ వ్రాసి ఆ కాలంలో పరిపాలన చేస్తున్న రాణి గారికి పంపించడమైనది. ఇది ఒక సత్య వాగ్దాత ధైర్యం. అందుకు భిన్నముగా చిల్లర జాతుల వారికి ఇమాంగా వాగ్దానం చేసిన ఆ అవతారుని ధైర్యము కూడ చూడండి. ఒక పోలీస్ అధికారి వచ్చి నీవు ఏదో ప్రకటన చేసినట్లు ప్రచారం జరుగుతుంది. నీవు ఏ ప్రకటన చేసావని ప్రశ్నించగా, ఆ చిల్లర జాతుల ఇమాం నేను ఏ ప్రకటన చేయలేదు, ఎవరో మీకు తప్పుడు సమాచారం అందించి ఉంటారని సమాధానం ఇచ్చెను. కావున ఆకతాయిల వ్యతిరేకత అధికముగా ఉంటుంది.

బంధువులు వ్యతిరేకించడం ప్రారంభించినచో వారి తిరస్కరణ చాలా కఠినముగా ఉంటుంది. ఎదుటి వారిని ఓడించడం కోసం వారు సక్రమమైన, అక్రమమైన మార్గాలను ఎంచుకుంటారు. ఈ విషయమును తెల్పిన తరువాత వారు (ర) మరల ఇట్లు తెల్పిరి: అహ్మదియ్యత్ వలన మా వంశంనకు చెందిన బంధువులెందరో మాకు దూరమైనారు. మేము వారితో కలవకపోవడం వలన కాదు, వారే మాతో కలియుటకు ఇష్టపడేవారు కాదు. మా బంధువుల నుండి మాకు తిట్లు లభించేవి. తరువాత కాలంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించిన మా పెద్దమ్మ కూడ మమ్ము దూషించే వారు. నేను 6, 7 సంవత్సారల వయస్సులో ఉన్నప్పుడు నేను మెట్ల ద్వార ఇంటిపై కప్పుకు వస్తుండగా, నన్ను చూసి మా పెద్దమ్మ పదే పదే " జిహూం జియాకాం ఓహూం జీ కోకో" ఈ పదమును పదే పదే అనడం వలన ఈ పదము నాకు గుర్తుండిపోయినది. నేను ఇంట్లోకి వెళ్లిన తరువాత ఈ పదము యొక్క అర్థం అడిగి తెలుసుకోగా నీ తండ్రి ఎలా చెడ్డవాడో, నీవు కూడ అలాగే చెడ్డవాడివని తెలిసింది. ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బహిష్కరించిరి. వారి ఇంటి పనులు చేయుటకు వచ్చే పని వారిని కూడ రాకుండా చేసారు. కుమ్మరి వారిని, ఇల్లు, ముంగిలి శుభ్రము చేయువారినీ అడ్డుకొనిరి. మా సోదరుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అన్న గారి భార్య, ఇతర బంధువులు, స్వయముగా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మేన మామా గారి కుమారుడు షేర్ అలి మొ॥ వారు రక రకాల ఇబ్బందులకు గురి చేసేవారు. ఒకసారి గుజరాత్ నుండి 7 గురు సోదరులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలుసు కొనుటకు ఖాదియాన్ వచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తోటను చూచుటకు తోట వద్దకు వెళ్లిరి, మార్గములో మా బంధువు ఒకరు తోట నాటుచుండిరి. ఆ బంధువు ఆ అతిథులను పలకరిస్తూ మీరు ఎక్కడి నుండి వచ్చారు?. ఎందుకు వచ్చారని ప్రశ్నించిరి. అందుకు ఆ అతిథులు మేము గుజరాత్ నుండి వచ్చాము, మిర్జా గారిని కలవడం కోసం వచ్చామని సమాధానం ఇచ్చిరి. అందుకు మా ఆ బంధువు చూడండి, నేను మిర్జా గారి స్వయాన మేన మామ కుమారుడను, మీ అందరి కన్న ఎక్కువ మిర్జా గారి గురించి నాకు తెలుసు, మిర్జా సాహెబ్ అలాంటి వాడు, ఇలాంటి వాడని తెలుపు చుండగానే అతనికి సమీపంలో ఉన్న ఒక అతిథుడు అతనిని పట్టుకొని, దూరంలో ఉన్న తన సోదరులను త్వరగా రండని పిలువ సాగెను. ఈ దృశ్యమును చూసిన ఆ బంధువు భయభ్రాంతులకు గురి అయ్యెను. అతని భయాన్ని చూసి ఆ అహ్మదియ్య అతిథి మేము నిన్ను ఏమి చేయము. ఎందుకనగా మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి బంధువులు, నేను కేవలం మా సోదరులకు నీ రూపాన్ని చూప దలచుకున్నాను. ఎందుకనగా షైతాన్ కనబడదని అందరు అంటూ ఉంటారు. కాని నేడు మేము ఆ షైతాన్‌ను చూసామని, అది నీ రూపంలో ఉన్నదని వదిలి వేసిరి.

నీవు తప్ప ఈ వంశస్థుల సంతానములు అంతమగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు చెప్పబడెను. వ్యతిరేకతలు ఎదురైనవి. అన్ని జరిగినవి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు అల్లాహ్ తాలా భరోసా ఇచ్చుచూ ఇట్లనెను. ఈ వంశ సంతానము నీతోనే కొనసాగును. ఇతరులందరు నామరూపాల్లేకుండా పోవుదురు. ఇలాగే జరిగినది. ఈ జమాఅత్‌లో చేరినవారు మాత్రమే నేటికి ఈ వంశములో మిగిలి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటన చేసినప్పుడు వంశములో సుమారు 70 మంది పురుషులుండిరి. కాని ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) శారీరక, ఆధ్యాత్మిక సంతానము తప్ప ఆ 70 మందిలో ఒక్కరికి సంతానము కూడ మిగలలేదు. తమతో సాధ్యమైనంత వరకు వారు హజ్రత్ గారి నామమును అంత మొందించుటకు ప్రయత్నించారు. పూర్తిగా తమ వంతు కృషి చేసినారు. ఫలితమేమైనది. వారు స్వయముగా అంతమైనారు. వారి సంతానములు అంతమైనవి. ఇది కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యమునకు ఒక గొప్ప సంకేతము.

మనము రోజు అల్లాహ్ తాలా సహాయపు క్రొత్త క్రొత్త దృశ్యములను చూస్తున్నాము. ఇతర ప్రజలు ఇతర జాతులు పూర్తిగా సాధారణ స్థాయికి దిగజారి పోయిన ఆ దృశ్యములను కూడ మనము చూచెదము. ఇన్ షా అల్లాహ్. కాని మనలో, మన సంతానములో కూడ ధార్మిక స్ఫూర్తి నింపుకొవలసిన అవసరము మనకు గలదు. తద్వారా అల్లాహ్ తాలా మనకి దృశ్యములను చూపును. సహాయములు ఉన్నచోట వ్యతిరేకతలు కూడ యుండును. ప్రవక్తల పక్షములతో సదా ఇలాగే జరుగుతూ వచ్చెను. కాని ఈ వ్యతిరేకతలు భయపెట్టక విశ్వాసమును దృఢపరుచును, విశ్వాసమును పెంచుటకు కారణమగును. ఆమీన్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz